# నవభూమి హైదరాబాద్

19 ఆగస్టు,2025 మంగళవారం | పేజీలు:15

www.epaper.navabhoomi.in




## ఎవరూ చేయలేని పనిని మేం చేసి చూపిస్తాం

❑ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 18 :** ఆనాడే బహుజనుల సామ్రాజ్యాన్ని స్థాపించిన గొప్ప పోరాట యోధుడు సర్దార్సర్వాయి పాపన్న గౌడ్ గత ప్రభుత్వం ఖిలాషాపూర్ కోటను మైనింగ్ పేరుతో చరిత్రను కాలగర్భంలో కలిపేందుకు కుట్ర చేసింది ఆనాడు కోటపైకి వెళ్లి చూసి కోటను కాపాడి చారిత్రక పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని చెప్పాం ప్రపంచంలోనే మూడో అతిపెద్ద వ్యవస్థగా భారత్‌ను తీర్చిదిద్దే నాయకత్వాన్ని గాంధీ కుటుంబం అందించింది ఆ వారసత్వాన్ని కొనసాగిస్తూ దేశ సమగ్రత కోసం రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర నిర్వహించారు ఆ సందర్భంగా కులగణన చేసి తీరుతామని తెలంగాణ ప్రజలకు మాట ఇచ్చారు గాంధీ కుటుంబం మాట ఇచ్చిందంటే అది శిలా శాసనం రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం దేశంలో ఏ రాష్ట్రం చేయని పనిని తెలంగాణలో మేం చేసి చూపించాం పక్కా ప్రణాళిక ప్రకారం శాస్త్రీయంగా కులగణన చేసి చూపించాం కులగణన ద్వారా బహుజనుల సంఖ్య 56.33 శాతంగా తేల్చాం విద్య, ఉద్యోగ, ఉపాధితో పాటు రాజకీయాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రెండు వేర్వేరు చట్టాలు చేసి కేంద్రానికి పంపాం గత ప్రభుత్వంలో కేసీఆర్ చేసిన చట్టం బీసీలకు శాపంగా మారింది అందుకే చట్టాన్ని సవరిస్తూ ఆర్డినెన్స్ ను గవర్నర్ కు పంపితే.. గవర్నర్ రాష్ట్రపతికి పంపారు 5 నెలలు గడిచినా బిల్లులను ఆమోదించకపోవడంతో బహుజనుల కోసం ఢిల్లీలో ధర్నా చేశాం బహుజనుల కోసం బీజేపీ, బీఆరెస్ ఆ ధర్నాకు ఎందుకు రాలేదు బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటుంది కిషన్ రెడ్డి, మోదీ కాదా?మత ప్రాతిపదికన రిజర్వేషన్లు చట్టంలోనే లేదు..ఎందుకు అబద్ధాలతో బహుజనులకు అన్యాయం చేయాలని చూస్తున్నారు? నాగ్ పూర్, గుజరాత్, ఉత్తరప్రదేశ్ లో బీసీలలో ముస్లింలకు రిజర్వేషన్లనుంతొలగించగలరా 56 ఏళ్లుగా ఇవి అమలు జరుగుతున్నాయి మతం ముసుగులో బహుజనుల రిజర్వేషన్లను అడ్డుకుంటున్నారు రాహుల్ గాంధీపై కోపం ఉంటే ఆయనపై చూపండి.. ఆయన సిద్ధాంతాలపై చూపొద్దు. రాహుల్ గాంధీ సూచనలను అమలు చేయడం మా బాధ్యత సమస్య వచ్చినపుడు పోరాడేందుకు మీ నైతిక మద్దతు ఉండాలి విద్య ఒక్కటే బహుజనుల తలరాతలు మారుస్తుంది. మీకు నాణ్యమైన చదువు ఇచ్చి, ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుంది మీరంతా ఉన్నత చదువులు చదివి రాజ్యాధికారం సాధించాలి బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం వచ్చినప్పుడే సమాజం బాగుపడుతుంది విగ్రహాలు వర్ధంతులు, జయంతుల కోసం కాదు.. వారి స్ఫూర్తిని రగిలించిందుకే అందుకే రాష్ట్రానికి గుండెకాయ లాంటి సచివాలయం సమీపంలో

## కూకట్‌పల్లిలో 10 ఏళ్ల బాలిక హత్య

❑ మిస్టరీగా మారిన ఘటన

❑ ఇంత అమానుషంగా చిన్నారిని హత్య చేయడం వెనుక ఏ కారణం ఉండొచ్చు...?

❑ నిందితులను పట్టుకునేలా ప్రత్యేక బృందాలు పనిచేస్తున్నాయని పోలీస్ వర్గాల వెల్లడి





**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 18:** అభంశుభం తెలియని 10 ఏళ్ల మైనర్ బాలికను గుర్తు తెలియని దుండగులు అత్యంత దారుణంగా హత్య చేసిన ఘటన కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని సందీప్ నగర్‌లో చోటుచేసుకుంది. ఈ ఘటన స్థానికులను తీవ్ర భయభ్రాంతులకు గురి చేసింది. వివరాల్లోకి వెళ్తే బ్రతుకు దెరువు నిమిత్తం నగరానికి వలసవచ్చిన వెంకటేష్, రేణుక దంపతులు ప్రైవేట్ ఉద్యోగాలపై ఆధారపడి జీవిస్తున్నారు. వీరికి ముగ్గురు పిల్లలు ఉండగా, పెద్ద కూతురు సహస్రాణి (10) స్థానిక పాఠశాలలో 6వ తరగతి చదువుతోంది. సోమవారం ఉదయం తల్లిదండ్రులు ఉద్యోగాలకు వెళ్లిపోగా, సహస్ర ఇంట్లోనే ఉంది. మధ్యాహ్నం 12.30 సమయంలో తండ్రి వెంకటేష్ లంచ్ బాక్స్ ఇవ్వడానికి ఇంటికి వచ్చి చూడగా, కూతురు మంచంపై రక్తపు మడుగులో పడి ఉండటం గమనించి షాక్‌కు గురయ్యాడు. బాలిక పొట్ట, శరీరంపై కత్తి గాట్లు ఉండటంతో, ఆమెను గుర్తు తెలియని వ్యక్తులు దారుణంగా హత్య చేసి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. సమాచారం అందుకున్న డీసీపీ సురేష్ కుమార్, ఏసిపి రవికిరణ్ రెడ్డి, సీఐ కేవీ. సుబ్బారావులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. సీసీ కెమెరా ఫుటేజీలు, స్థానికుల వివరాలను సేకరిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఇంత అమానుషంగా చిన్నారిని హత్య చేయడం వెనుక ఎవరి ప్రమేయం ? ఏ కారణం ? ఉండొచ్చు అనే అనుమానాలతో పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నారు. దీనిని ప్రణాళిక బద్ధమైన హత్యగా పోలీసులు భావిస్తున్నారు. ఈ మిస్టరీని త్వరితగతిన ఛేదించి నిందితులను పట్టుకునేలా ప్రత్యేక బృందాలు పనిచేస్తున్నాయని అధికార వర్గాలు స్పష్టం చేశాయి.

## భార్యను వేధిస్తున్న హీరో ధర్మ మహేష్

12



## శ్రీకృష్ణ జన్మాష్టమి శోభాయాత్ర దుర్ఘటనపై డిప్యూటీ సీఎం తీవ్ర దిగ్భ్రాంతి

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 18 :** ఉప్పల్ పీఎస్ పరిధిలోని రామంతపూర్ గోకులే నగర్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమి శోభాయాత్ర సందర్భంగా జరిగిన ఐదుగురు చనిపోయిన దుర్ఘటనపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటనకు గల కారణాలపై ఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్ ఫారుకి ద్వారా ఆరా తీశారు. ఈ ప్రమాదంలో అయిదుగురు మరణించడం, మరి కొంతమంది గాయపడటం దురదృష్టకర మన్నారు. ఈ సంఘటన తనను తీవ్రంగా కలచివేసిందన్నారు. మృతుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ప్రభుత్వం తరపున అన్ని రకాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సంఘటనపై పూర్తిస్థాయిలో దర్యాప్తు జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇలాంటి దురదృష్టకర సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, భద్రతా ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని, వారి ఆరోగ్య పరిస్థితిపై నివేదిక ఇవ్వాలని సూచించారు

## కాంగ్రెస్ ఓ చెత్త సర్కార్.. కేటీఆర్ ఘాటు విమర్శలు

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 18 :** రాష్ట్ర మున్సిపల్ శాఖ, ఆరోగ్య శాఖల సమన్వయ లోపంతో ఎక్కడ చూసినా మురుగు నీరు, చెత్తకుప్పలతో రాష్ట్రంలోని హైదరాబాద్ నగరం, ఇతర పట్టణాలు కంపు కొడుతున్నాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ ఓ చెత్త సర్కారని ఘాటుగా విమర్శించారు. ఈ వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ సర్కార్ పనితీరుతో ప్రభుత్వ, ప్రైవేటు దవాఖానాలు రోగులతో కిటకిట లాడుతున్నాయని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ హయాంలో వర్షాకాలానికి 2 నెలల ముందు నుంచే సీజనల్ వ్యాధులు, ఇతర ఆరోగ్య సమస్యలపై మున్సిపల్ శాఖ, జీహెచ్ఎంసీ, ఆరోగ్యశాఖలు సమన్వయ సమావేశాలు నిర్వహించి, ముందస్తు చర్యలు చేపట్టేవని ఆయన గుర్తు చేశారు కానీ ఇప్పుడా పరిస్థితులు కనిపించడం లేదని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలు ఈసురోమని అలమటిస్తుంటే పాలకులు మాత్రం ఆర్ఆర్ ట్యాక్స్ వసూళ్లలో బిజీగా ఉన్నారని కేటీఆర్ విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి విధానాలతో ప్రజలు అల్లాడిపోతున్నారని పేర్కొన్నారు.

# 4 గంటల్లోనే అదృశ్యమైన బాలుడిని వెతికి అప్పగించిన కెపిహెచ్బి పోలీసులు

### పోలీసుల పనితీరుకు స్థానికులు, తల్లితండ్రుల అభినందనలు



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 18:** కెపిహెచ్బి పోలీసుల వేగవంతమైన పనులు మరోసారి ప్రశంసలు అందుకున్నాయి. కేవలం నాలుగు గంటల్లోనే అదృశ్యమైన బాలుడిని కనుగొని తల్లిదండ్రుల చెంతకు చేర్చారు. వివరాల్లోకి వెళ్తే కేపీహెచ్‌బీ రోడ్ నెం.2లో నివసిస్తున్న నైతిక్ సింగ్ (15) సోమవారం ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లి కనిపించకుండా పోయాడు. ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే పోలీసులు కేసు నమోదు చేసి గాలింపు చర్యలు ప్రారంభించారు. సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించి, పలు కోణాల్లో ఆధారాలను విశ్లేషించిన పోలీసులు బాలుడి కదలికలపై క్లూ దొరకగానే ఆ దిశగా దూసుకెళ్లారు. చివరికి ఆర్‌టీసీ క్రాస్ రోడ్ వద్ద బాలుడిని గుర్తించి సురక్షితంగా తల్లిదండ్రుల వద్దకు అప్పగించారు. వేగవంతమైన స్పందనతో నాలుగు గంటల్లోనే బాలుడిని కనుగొన్న పోలీసుల పనితీరుకు స్థానికులతో పాటు తల్లి,దండ్రులు అభినందనలు తెలిపారు.

# సురేష్ యాదవ్ అంతిమ యాత్రలో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్ -నవభూమి:** రామంతాపూర్ ఘటనలో మృతి చెందిన సురేష్ యాదవ్ కుటుంబాన్ని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు.రామంతాపూర్ ఓల్డ్ విలేజ్ లోని సురేష్ యాదవ్ నివాసానికి పరమేశ్వర్ రెడ్డి చేరుకున్నారు.అనంతరం వారి బంధు మిత్రులతో కలిసి అంతిమ యాత్రలో పాల్గొన్నారు.

# భట్టి, ఉత్తమ్‌లపై కేసు కొట్టివేత

**హైదరాబాద్-నవభూమి:** ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిపై నమోదైన ఓ క్రిమినల్ కేసును హైకోర్టు సోమవారం కొట్టివేసింది. కేంద్రం తీసుకొచ్చిన వ్యవసాయ చట్టాలను వెనక్కి తీసుకోవాలని, పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని డిమాండు చేస్తూ 2021లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజ్‌భవన్ వరకు ర్యాలీ నిర్వహించారు. దీనిపై సైదాబాద్ పోలీసస్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ కేసును కొట్టివేయాలని కోరుతూ వారు హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ కే లక్ష్మణ్ ధర్మాసనం విచారణ చేపట్టింది. రెచ్చగొట్టే ప్రసంగాలు చేసినట్లుగానీ, ర్యాలీలో హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నట్లుగానీ, శాంతిభద్రతలకు విఘాతం కలిగినట్లు గానీ ఆధారాలు లేవని పేర్కొంటూ కేసును కొట్టివేసింది.

# రాజ్ భవన్‌లో ఉచిత మెగా వైద్య శిబిరం

- తెలంగాణ గవర్నర్, రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు జిష్ణు దేవ్ వర్మ చేత ప్రారంభం
- ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆఫ్, డిసేబుల్డ్ ఫౌండేషన్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత సర్జికల్ అండ్ మెడికల్ క్యాంప్
- 20 వేల విలువైన వైద్య సేవలు, మొత్తం 3 వేల మందికి చేకూరిన లబ్ధి





**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 18:** ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆఫ్ హైదరాబాద్, డిసేబుల్డ్ ఫౌండేషన్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో రాజ్‌భవన్‌లో ఉచిత మెగా సర్జికల్ అండ్ మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ గవర్నర్ మరియు రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు జిష్ణు దేవ్ వర్మ ప్రారంభించారు. ప్రత్యేక అతిథిగా షెడ్యూల్ కులాల అభివృద్ధి, గిరిజన సంక్షేమం, మైనారిటీ సంక్షేమం, వికలాంగుల సాధికారత, సీనియర్ సిటిజన్స్, ట్రాన్స్‌జెండర్ పర్సన్స్ విభాగాల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లు పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. ఈ క్యాంపులో బీఎండీ, బీఎంఈ, డీఎస్, డెంటల్ చెకప్, కంటి పరీక్షలు, ఫైబ్రోస్కాన్, జిఆర్‌బిఎస్, ఫిజియోథెరపీ, గైనకాలజిస్ట్, జనరల్ ఫిజిషియన్, ఆర్థోపెడిషియన్ వంటి విభాగాల్లో కన్సల్టేషన్, మందులు, టెస్టులు ఉచితంగా అందించారు. ఒక్కొక్కరికి సుమారు రూ.20 వేల విలువైన ఈ వైద్య సేవలను మొత్తం 3 వేల మందికి లబ్ధి చేకూర్చారు. డాక్టర్ మణి కుమార్, డాక్టర్ వినీష, డాక్టర్ ప్రిన్సీ, డాక్టర్ పవన్, డాక్టర్ ప్రసన్న, డాక్టర్ అఖిల వైద్య సేవలు అందించారు. రాందేవ్ రావు హాస్పటల్ సీఈఓ డాక్టర్ యోబు, అడ్మిన్ మేనేజర్లు కల్పన, శ్రవణ్ కుమార్ రెడ్డి, అశోక్‌తో పాటు హాస్పిటల్ సిబ్బంది పాల్గొని శిబిరం ను విజయవంతం చేశారు.

## కూకట్‌పల్లి ఫామ్‌హౌస్ పేకాట ఘటనపై

# కాంగ్రెస్ పార్టీ నాయకులు శివచౌదరి ఘాటు వ్యాఖ్యలు

- ఎమ్మెల్సీ నవీన్‌రావు తండ్రి కొండలరావు ఫోటోను సోషల్ మీడియాలో లీక్ చేయడం పెద్ద పన్నాగమే
- బీఆర్ఎస్‌లో ఆధిపత్య పోరులో అడ్డుకోవడానికే కావాలనే కొండలరావును మీడియా ముందు బలి చేశారా..?
- తన అనుచరుడిని కార్పొరేటర్‌ను చేయడం కోసం ప్రత్యర్థి వర్గ కార్పొరేటర్‌ను బలి చేస్తారా?
- నిర్వాహకుల పేర్లు బయటకు రానీయకుండా అడ్డుకున్నది ఎవరు?



**కూకట్‌పల్లి , నవభూమి ప్రతినిధి, ఆగస్టు 18:** కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బందువులు నిర్వహిస్తున్న పేకాట శిబిరాన్ని కాపాడేందుకు అధికార యంత్రాంగం, మీడియా ఎందుకు మౌనం వహిస్తోంది ? అంటూ కాంగ్రెస్ పార్టీ యువనేత శివ చౌదరి మండిపడ్డారు. ఎమ్మెల్యే వియ్యంకుడు తులసిరావు పేరుతో నడుస్తున్న ఫామ్‌హౌస్ నుంచే పేకాట దందా సాగుతున్నా, ఆయన పేరును మీడియాలో రానీయకుండా వారి పై వత్తిడి తీసుక వస్తూ అడ్డుకోవడం వెనుక ఎవరి హస్తం ఉందని ఆయన ప్రశ్నించారు. అదేవిధంగా పేకాట ఫాంహౌస్ ను సీజ్ చేపిస్తున్నారా లేదా సూటిగా అడిగారు. ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌కు కూతవేటు దూరంలోనే ఉన్న ఈ ఫామ్‌హౌస్‌పై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం, మీడియా సమావేశం నిర్వహించకపోవడం అనుమానం రేకెత్తిస్తోందన్నారు. ఎమ్మెల్యే అధికారాన్ని కాపాడేందుకే ఈ నాటకం జరుగుతోందా? లేక బందువుల దందాను కాపాడేందుకా? అని ప్రశ్నించారు. ఎమ్మెల్సీ నవీన్‌రావు తండ్రి కొండలరావు ఫోటోను మొదటి రెండు గంటలు దాచిపెట్టి, తరువాత సోషల్ మీడియాలో లీక్ చేయడం వెనుక కూడా పెద్ద పన్నాగమే ఉందని శివచౌదరి ఆరోపించారు. బీఆర్ఎస్‌లో ఆధిపత్య పోరులో కొందరిని అడ్డుకోవడానికే కావాలనే కొండలరావును మీడియా ముందు బలి చేశారా లేక నిజంగానే ఇరికించారా? అని వ్యాఖ్యానించారు. పేకాటలో పట్టుబడిన ఆల్విన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్‌పై కూడా శివచౌదరి అనుమానం వ్యక్తం చేశారు. ప్రజలతో కలిసిమెలిసి పనిచేస్తున్న కార్పొరేటర్‌ను ఇరికించటం వెనుక ఎవరి ఆట ఉందో ప్రజలు బాగా గమనిస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే అనుచరుడి ని కార్పొరేటర్ ను చేయడం కోసం ప్రత్యర్థి వర్గ కార్పొరేటర్‌ను బలి చేస్తారా ? అని దుమ్మెత్తిపోశారు. మీడియాకు ఫోన్ చేసి అసలు నిర్వాహకుల పేర్లు బయటకు రానీయకుండా అడ్డుకున్నది ఎవరు? కూకట్పల్లిలో ప్రజలు పేకాట రాయుళ్ల బారిన పడుతుంటే ఎమ్మెల్యే మాత్రం ఎందుకు నోరు మెదపడం లేదు ? ఈ దందా ఇలాగే కొనసాగితే ప్రజలే బహిరంగంగా సమాధానం కొరతారని శివచౌదరి హెచ్చరించారు.

# వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గానికి కార్పొరేటర్ శుభాకాంక్షలు



**కూకట్ పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 18:** వివేకానంద నగర్ డివిజన్‌లోని వెంకటేశ్వర్ నగర్ 35 బ్లాక్ వెల్ఫేర్ అసోసియేషన్‌కి ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులు సోమవారం గౌరవ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి, రంగారావు లను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు అందుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రోజా దేవి నూతన కార్యవర్గంలోని సలహాదారులు రాములు సాగర్, రామ్ సాగర్, నర్సింగ్ రావు, సత్యనారాయణ, అధ్యక్షుడు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, కోశాధికారి అనిల్‌తో పాటు ఇతర సభ్యులను సన్మానించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను వెలుగులోకి తెచ్చేలా వెల్ఫేర్ అసోసియేషన్ పని చేయాలని ఆమె సూచించారు. ప్రజల సమస్యలను సమయానుకూలంగా తనకు తెలియజేస్తే, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## సామాజిక సమానత్వం కోసం పోరాడిన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న, కార్పొరేటర్ బన్నాల



**ఉప్పల్ -నవభూమి:** చిల్కానగర్ డివిజన్ లోనీ నోవా బంకేట్ హాల్ వద్ద సర్దార్ సర్వాయి పాపన్న కమిటీ ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని పురస్కరించుకుని చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ వారి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవం సామాజిక రాజకీయ సమానత్వం కోసం పోరాడిన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ అని అన్నారు. ఈకార్యక్రమంలో సర్దార్ సర్వాయి పాపన్న కమిటీ సభ్యులు నేర్దం భాస్కర్ గౌడ్,గజ్జల సత్యరాజ్ గౌడ్,భూత్పూరి నవీన్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,సీనియర్ నాయకులు ఎదుల కొండల్ రెడ్డి,కోకొండ జగన్, రామాంజనేయులు,శ్యామ్, పాల్గొన్నారు.

## అభయాంజనేయ స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి: కార్పొరేటర్ బన్నాల

### అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన కార్పొరేటర్ బన్నాల



**ఉప్పల్ -నవభూమి:** చిల్కానగర్ డివిజన్లోని ఎన్,జిఆర్ఐ జిఈ క్యాపిటల్ వద్ద శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవ మహోత్సవంలో ముఖ్య అతిథులుగా పాల్గొనీ ప్రత్యేక పూజలు పాల్గొన్న చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్.అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ ఎన్,జిఆర్ఐ అభయాంజనేయ స్వామి ఆలయం ఎంతో ప్రఖ్యాతి గాంచిన ఆలయం అని ఇక్కడ కోరుకున్న కోరికలు అన్ని నెరవేరుతాయని ఆ అభయ ఆంజనేయ స్వామి ఆశీస్సులు ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని కొనియాడారు. ఈకార్యక్రమంలో ఆలయ ఈవో కె,వెంకన్న,ఆలయ చైర్మన్ దిక్కుమల్ల అంజయ్య గుప్తా, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,నాయకులు కోకుండా జగన్ రామాంజనేయులు,శ్యామ్, డోనర్ సంతోష్ కుమార్ నంద, వేణుగోపాల్ రెడ్డి,జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్,అర్చకులు గంభీపురం రవీంద్ర శర్మ , సంతోష్,మాజీ చైర్మన్లు లక్ష్మీనారాయణ,నాగయ్య, అంజయ్య,వెంకట్ రెడ్డి, నరసింహ,పాల్గొన్నారు

# మొఘలుల అరాచకాలపై పోరాడిన యోధుడు

- మియాపూర్‌లో సర్వాయి పాపన్న జయంతి వేడుకలు
- నివాళి అర్పించిన పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ





**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, ఆగస్టు 18:** మొఘల్ చక్రవర్తుల నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న జీవితం సమాజానికి స్ఫూర్తిదాయకమని పిఎసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ కొనియాడారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి సందర్భంగా సోమవారం మియాపూర్ ఆల్విన్ కాలనీ క్రాస్ రోడ్డు వద్ద గల ఆయన విగ్రహానికి కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రెడ్డి రఘునాథ్ రెడ్డి, శేరిలింగంపల్లి గౌడ సంక్షేమ సంఘం నాయకులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ సర్వాయి పాపన్న 17వ శతాబ్దంలో మొఘల్ చక్రవర్తుల రాచరిక నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పేద ప్రజలను సంఘటితం చేసి గెరిల్లా పోరాటాలు చేశారని చెప్పారు. సామాన్యులనే సైనికులుగా మార్చి భువనగిరి కోట, గోల్కొండ కోటనే కొల్లగొట్టిన ధీశాలి అని అన్నారు. ఛత్రపతి శివాజీ ముస్లింల పాలన అంతానికి మహారాష్ట్రలో ఎలాగైతే పోరాటం చేశారో పాపన్న కూడా తెలంగాణాలో మొఘల్ పాలన అంతానికి పోరాడారు. మొఘల్ చక్రవర్తి, ఔరంగజేబ్ సైన్యానికి వ్యతిరేకంగా పోరాడారని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. ఈ జయంతి వేడుకల్లో శేరిలింగంపల్లి గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు దొంతి లక్ష్మీనారాయణ గౌడ్, ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్ గౌడ్, యూత్ కమిటీ అధ్యక్షుడు బాలింగ్ గౌతమ్ గౌడ్, నాయకులు ఓంప్రకాష్ గౌడ్, నాగేశ్వర్ గౌడ్, బాలింగ్ యాదగిరి గౌడ్, నిమ్మల ధాత్రినాథ్ గౌడ్, కనకమామిడి వెంకటేష్ గౌడ్, కొమరగోని సురేష్ గౌడ్, వీరేందర్ గౌడ్, వెంకటేష్ గౌడ్, ఏకనాథ్ గౌడ్, చింతకింది రవీందర్ గౌడ్, పలువురు కమిటీ సభ్యులతో పాటు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, సత్తూర్ శిరీష, తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టుల సంక్షేమ నిధి కమిటీ 3వ సమావేశం



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 18 :** జర్నలిస్టుల రాష్ట్ర సంక్షేమ నిధి నుంచి 25 మంది వర్కింగ్ జర్నలిస్టులకు సోమవారం నాడు ఆర్థిక సహాయం మంజూరు చేసినట్లు తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. నాంపల్లిలోని తెలంగాణ మీడియా అకాడమి కార్యాలయ కాన్ఫరెన్స్ హాలులో సోమవారంనాడు జర్నలిస్టుల సంక్షేమ నిధి కమిటీ 3వ సమావేశం చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఆర్థిక సహాయం కోసం వచ్చిన దరఖాస్తులను కమిటీ సభ్యులు పరిశీలించి 18 మంది మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు, తీవ్ర ప్రమాదాలకు గురైన, దీరకాలికంగా అనారోగ్యం బారిన పడిన ఏడుగురు జర్నలిస్టులకు కూడా కమిటీ ఆర్థిక సహాయం మంజూరు చేసింది. ఈ కమిటీ సమావేశంలో ఎంపికైన 18 మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు ఒక లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సాయం, అలాగే ఆయా కుటుంబాలకు ఆగష్టు, 2025 మాసం నుండి ప్రతి నెల మూడు వేల రూపాయల చొప్పున పెన్షన్ ఐదు సంవత్సరాల పాటు అందజేస్తామని ఆయన తెలిపారు. మరణించిన జర్నలిస్టుల కుటుంబాలలో ఎల్.కే.జి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న ఇద్దరు పిల్లలకు ఒక్కొక్కరికి నెలకు ఒక వెయ్యి రూపాయల చొప్పున ట్యూషన్ ఫీజును మంజూరు చేస్తున్నట్లు ఆయన వివరించారు. రోడ్డు ప్రమాదం, రైలు ప్రమాదం కారణంగా శాశ్వతంగా అంగవైకల్యం పాలైనవారు, క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నవారు, బ్రెయిన్ హేమరేజ్, బ్రెన్ ట్యూమర్ వ్యాధి గ్రస్తులు పని చేయలేని స్థితిలో ఉన్న ఆరుగురు జర్నలిస్టులకు ఒక్కొక్కరికి ఒక లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయము, మరోకరికి 50 వేల రూపాయల చొప్పున జర్నలిస్టుల సంక్షేమ నిధి నుంచి ఆర్థిక సహాయం చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కమిటీ సమావేశంలో మీడియా అకాడమి కార్యదర్శి నాగులపల్లి వెంకటేశ్వర రావు, సమాచార శాఖ జాయింట్ డైరెక్టర్ డి.ఎస్. జగన్, ఫైనాన్స్ డిప్యూటీ సెక్రటరీ మహమ్మద్ ఇక్బాల్ హుస్సేన్, ఉస్మానియా యూనివర్సిటీ జర్నలిజం కమ్యూనికేషన్ డిపార్టుమెంట్ హెడ్ డాక్టర్ సతీష్ కుమార్ తల్లాడి, డా.బిఆర్. అంబేద్కర్ యూనివర్సిటీ జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ డిపార్టుమెంట్ ఇంచార్జి హెడ్ డా. యాదగిరి కంబంపాటి, దూరదర్శన్ పోగ్రాం ఇంచార్జి సత్యనారాయణ, ఆల్ ఇండియా రేడియా అసిస్టెంట్ డైరెక్టర్ , హెడ్ ఆఫ్ ప్రోగ్రాంస్ సుంకశారి రమేష్, మీడియా అకాడమి అకౌంట్స్ ఆఫీసర్ పూర్ణ చందర్ రావు, పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మోసపూరిత పాలనను ఎండగడతాం

- రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి



**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, ఆగస్టు 18:** మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ తీరును ఎండగడతామని భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోపుగొండ మహిపాల్ రెడ్డి అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన తోపుగొండ మహిపాల్ రెడ్డిని రంగారెడ్డి అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించారు. శేరిలింగంపల్లిలో సాధారణ కార్యకర్తగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించి బూత్ స్థాయి, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ అంచలంచెలుగా ఎదిగారు. ఈ సందర్భంగా మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా శాఖలో స్థానం కల్పించినందుకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్ రావు, జిల్లా అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి ఎం.రవికుమార్ యాదవ్, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ తీరును ఎండగడతామని అన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు చెంపపెట్టు లాంటి తీర్పునిస్తారని హెచ్చరించారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయం సాధించే దిశగా కార్యాచరణ ఉంటుందని జిల్లా ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి తెలిపారు

# చిలుకానగర్‌లో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ 375వ జయంతి ఉత్సవాలు



**ఉప్పల్ -నవభూమి:** ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముళ్ళ పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు చిలుకనగర్ డివిజన్ లో చిలుకనగర్ గడ్డ పైన డివిజన్ ఇంచార్జి ఆకిటి ఆగం రెడ్డి ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ 375వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించి పండ్లు పంపిణి చేసారు.ఈ సందర్భంగా డివిజన్ ఇంచార్జి ఆకిటి ఆగం రెడ్డి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం బహుజనుల ప్రభుత్వం అనీ అందుకే నిరంకుశత్వాన్ని ఎదిరించిన ఆత్మగౌరవ ప్రతీక, బహుజన ప్రజారాజ్య స్థాపకుడు, బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు,శ్రీసర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ జయంతి ఉత్సవాలను అధికారికంగా జరపడం అదే విదంగా ట్యాంక్ బండ్ దగ్గర బోట్స్ క్లబ్ పక్కన శ్రీసర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ విగ్రహ ఏర్పాటుకు ఈరోజు రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి భూమి పూజ నిర్వహించండం చాల హర్షించ దగిన విషయం అనీ అదే విదంగా బహుజనులు రిజర్వేషన్స్ కోసం ఎల్లపుడు పోరాడే ప్రభుత్వం అనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బజార్ జగన్ గౌడ్,రఘుపతి రెడ్డి,కొంపల్లి బాలరాజ్,మహేందర్ ముదిరాజ్,అమరేశ్వరి, సుశీల,ప్రేమలత,శ్రీరాములు, శంకర్, కిరణ్ రమేష్, జంగయ్య జగదీష్, రమేష్ గౌడ్,రాము గౌడ్,బహుజన నాయకులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,పాల్గొన్నారు

# రామంతాపూర్ బాధితులకు ఎక్స్ గ్రేషియా

**సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి విషయాన్ని తీసుకెళ్లిన పరమేశ్వర్ రెడ్డి**

**బాధిత కుటుంబాలను పరామర్శించి రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించిన మంత్రి శ్రీధర్ బాబు**



**ఉప్పల్ -నవభూమి:** రామంతాపూర్ బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచింది. ఒక్కో కుటుంబానికి రూ.5 లక్షల చొప్పున పరిహారం ఇవ్వనున్నట్లుగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు.రామంతాపూర్ లో కరెంట్ షాక్ ఘటనలో ఐదుగురు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బాధితులకు న్యాయం చేయాలని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లారు.వెంటనే మంత్రి శ్రీధర్ బాబు స్పందించి బాధిత కుటుంబాలను పరమేశ్వర్ రెడ్డి,బొంతు శ్రీదేవితో కలిసి పరామర్శించారు.ఈ మేరకు మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 5 లక్షల ఎక్స్రేషియా ప్రభుత్వం తరుపున నుంచి ప్రకటించారు.ఈ ఘటనలో గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని సంబంధిత అధికారులకు మంత్రి శ్రీధర్ బాబు సూచించారు.ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేసి సమగ్ర నివేదిక ఇవ్వాలని జీహెచ్ఎంసీ కమిషనర్, జిల్లా కలెక్టర్ కు మంత్రి ఆదేశించారు. ఇదే కాకుండా ప్రమాదానికి కారణమైన విద్యుత్ తీగలను తక్షణమే తొలగించాలని సంబంధిత విభాగాల అధికారులకు సూచించారు.

# రాష్ట్రంలో ప్రస్తుత యూరియా పరిస్థితులపై మంత్రి తుమ్మల సంబంధిత జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 18 :** జిల్లాల్లో యూరియా సరఫరా పరిస్థితులను అధికారులు మంత్రికి తెలియజేయగా, రైతులు ఇబ్బందులు పడకుండా తీసుకోవాల్సిన చర్యలను దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఎప్రిల్ లో 1.7, మే లో 1.6, జూన్ లో 1.7, జులైలో 1.6, ఆగస్టులో 1.7 లక్షల మెట్రిక్ టన్నులు యూరియా కేటాయించి, ఎప్రిల్ లో 1.21, మేలో 0.88, జూన్ లో 0.98, జులై లో 1.43, ఆగస్టులో 0.82 లక్షల మెట్రిక్ టన్నులు సరఫరా చేసిందని అన్నారు. కేటాయింపుల ప్రకారం రాష్ట్రానికి యూరియా ను సరఫరా చేయలేక పోవటం వలన ప్రస్తుతం రాష్ట్రంలో 2.98 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా లోటు ఏర్పడటంతో రైతులకు పంటకు సరిపడా యూరియాను ఒకేసారి అందించలేకపోతున్నాము. ప్రస్తుతం ఉన్న లోటును దృష్టిలో పెట్టుకొని జిల్లా కలెక్టర్లకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుత నిల్వలపై పటిష్టమైన పర్యవేక్షణ ఉండాలని, హోల్ సేల్, రిటైల్ డీలర్లు, సహకార సంఘాల గోదాములలో రోజువారి యూరియా స్టాక్ ను పర్యవేక్షించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయశాఖ నుండి వచ్చే వివరాలను జిల్లా స్థాయిలో సమన్వయం చేసుకొని మండలాల వారీగా అవసరానికి అనుగుణంగా కేటాయింపు చేయాలని కలెక్టర్లకు సూచించారు. యూరియా సరఫరాలో చిన్న, సన్నకారు రైతులకు ప్రాధాన్యత ఇవ్వాలని, పెద్ద రైతుల అవసరాలకు విడతల వారిగా సరఫరా చేసే అవకాశాలను పరిశీలించాలని అన్నారు. అవసరమైతే పట్టాదారు పాసుపుస్తకాలు అనుసంధాన చేయాలన్నారు. రైతులకు టోకెన్లు జారీ చేసి ఎలాంటి గందరగోళం లేకుండా యూరియా సరఫరా చేయాలని, యూరియాను వ్యవసాయేతర అవసరాలకు మళ్లించకుండా, అన్ని శాఖల అధికారులతో టాస్క్‌ఫోర్స్ బృందాలు ఏర్పరిచి అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్, రాష్ట్రాల మధ్య అక్రమ రవాణా అడ్డుకునేలా కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రిగారు అన్నారు. అధిక ధరలకు విక్రయించే లేదా ఇతర ఉత్పత్తులతో కట్టిపెట్టే ప్రైవేట్ డీలర్లపై ప్రత్యేక దృష్టి పెట్టి, అలాంటి వారిపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పారిశ్రామిక అవసరాలకు సబ్సిడీ యూరియా మళ్లించే అవకాశమున్న యూనిట్లపై తనిఖీలు చేసి, వారి ఉత్పత్తి గణాంకాలు, బిల్లులు సరిపోల్చి, ఏమైనా పెద్ద వ్యత్యాసం ఉంటే డీలర్ మరియు యూనిట్‌పై కేసులు నమోదు చేయాలపి అన్నారు. యూరియా వినియోగాన్ని సమీక్షించేందుకు ప్రతి నెల 20 కొనుగోలుదారులు, తరచుగా కొనేవారు, అధికంగా అమ్మిన రిటైలర్ల వివరాలను వెబ్‌సైట్‌లో తనిఖీ చేయాలని, రైతులకు యూరియాను మితంగా ఉపయోగించాలనీ, నానో యూరియా, కాంప్లెక్స్ ఫెర్టిలైజర్స్, బయో-ఫెర్టిలైజర్స్ వంటివి వినియోగించమని ప్రోత్సహించేలా కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. స్థానిక మీడియా ద్వారా ప్రకటనలు విడుదల చేసి, రైతులకు ప్రభుత్వం సమయానికి సరఫరా చేస్తున్నదని నమ్మకం కల్పించాలని అన్నారు. ఈ విషయాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకొని, మండలాల వారీగా కలెక్టర్లు స్వయంగా పర్యవేక్షించి, వ్యవసాయశాఖ, పోలీస్, సహకార సంస్థలతో సమన్వయం చేసి పారదర్శకంగా పంపిణీ జరిగేలా చూడాలని అన్నారు. యూరియా సరఫరా సాధారణ స్థితికి చేరేవరకు కఠినంగా పర్యవేక్షణ కొనసాగించాలని కలెక్టర్లను ఆదేశించారు.

ప్రతిపక్ష నాయకులు మాట్లాడే మాటలకు భయాందోళనలకు గురయ్యి యూరియాను అవసరానికి మించి కొనుగోలు చేయవద్దని ఈ సందర్భంగా రైతులను కోరారు



# రాజ్ భవన్ వద్ద గవర్నర్ చేతుల మీదుగా ఉచిత మెగా సర్జికల్ హెల్త్ క్యాంప్ ప్రారంభం







**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 18 :** డివైంగ్జన్ కోసం వైద్య సహాయం అందించడానికి అంకితమైన ఉచిత మెగా సర్జికల్ దిద్దుబాటు ఆరోగ్య శిబిరాన్ని సోమవారం శాన్ముక్తి, రాజ్ భవన్ కమ్యూనిటీ హాల్ వద్ద తెలంగాణ గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ ద్వారా ప్రారంభించారు. డిసేబుల్ ఫౌండేషన్ ట్రస్ట్, డాక్టర్ నారి ఛారిటబుల్ ట్రస్ట్, అగర్వాల్ సేవా డాల్, రవి హెలియోస్ హాస్పిటల్, పిట్టి ట్రస్ట్ మరియు అనేక ఇతర సహాయక సంస్థల సహకారంతో హైదరాబాద్ బ్రాంచ్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ (ఐఆర్సిఎస్), ఈ కార్యక్రమాన్ని సంయుక్తంగా నిర్వహించారు. ఈ శిబిరం ఉచిత నిపుణుల శస్త్రచికిత్సా విధానాలు, రోగనిర్ధారణ పరీక్షలు, ఆప్తాల్మిక్ పరీక్షలు మరియు వైకల్యాలున్న వ్యక్తులకు కళ్ళజోడుల పంపిణీని అందించడం, చాలా అట్టడుగున ఉన్నవారికి నాణ్యమైన ఆరోగ్య సంరక్షణను పొందేలా చేస్తుంది.

ఈ సమావేశాన్ని ఉద్దేశించి, గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఆరోగ్య శిబిరాన్ని కేవలం వైద్య సేవగా కాకుండా "కరుణ, సహకారం మరియు సామాజిక బాధ్యత యొక్క శక్తివంతమైన వ్యక్తీకరణ" గా ప్రశంసించారు. ఆసుపత్రులు, ఎన్జీఓలు మరియు వాలంటీర్లు సామూహిక ప్రయత్నాల యొక్క ప్రాముఖ్యతను అతను విభిన్నంగా భావించిన సంఘం ఎదుర్కొంటున్న ఆరోగ్య సంరక్షణ అంతరాలను తగ్గించడంలో నొక్కిచెప్పారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ నాయకత్వంలో అమలు చేయబడిన వికలాంగుల హక్కుల హక్కుల ఆమోదం కూడా గవర్నర్ గుర్తుచేసుకున్నారు, ఇది వైకల్యం యొక్క నిర్వచనాన్ని ఏడు నుండి ఇరవై ఒక్క వర్గాలకు, యాసిడ్ అటాక్ బతికి ఉన్న వారితో సహా విస్తరించింది. ఈ చట్టం, లక్షలాది మంది దివ్యంగ్జన్ వారి హక్కులను గుర్తించి, చేర్చడానికి మార్గాలను విస్తృతం చేయడం

## రాజ్‌భవన్ ప్రాంగణంలోని సంస్కృతిక కళాభవనంలో పిట్టి ట్రస్ట్ సహకారంతో మెగా మెడికల్ హెల్త్ క్యాంపు

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 18 :** డిజేబుల్ ఫౌండేషన్ ట్రస్ట్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో, పిట్టి ట్రస్ట్ సహకారంతో, మెగా మెడికల్ హెల్త్ క్యాంప్ను రాజ్‌భవన్ ప్రాంగణంలోని సంస్కృతిక కళాభవనంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ, వికలాంగుల అవసరమైన ప్రజలకు వైద్య, ఆరోగ్య సేవలు చేరువ కావడానికి ఇలాంటి క్యాంపులు ఎంతో ఉపయుక్తమని పేర్కొన్నారు. సమాజంలో సేవా కార్యక్రమాలు మరింత విస్తరించడానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రోత్సాహకర చర్యలు చేపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ మాట్లాడుతూ, సమాజంలోని బలహీన వర్గాలకు వైద్య సేవలు అందించడంలో స్వచ్ఛంద సంస్థల పాత్ర ప్రశంసనీయం అని అభినందించారు. ఈ కార్యక్రమంలో వైద్య నిపుణులు, స్వచ్ఛంద సంస్థలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముఖ్య అతిథులలో పాల్గొన్నవారు: చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ఎం. వీరయ్య హైదరాబాద్ జిల్లా కలెక్టర్ శ్రీమతి హరిచందన పిట్టి ట్రస్ట్ చైర్మన్ శరద్ డా. విజయభాస్కర్

## మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 5 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 18 :** శోభాయాత్ర దుర్ఘటనలో మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 5 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా గాయపడ్డ వారికి వైద్య ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుంది ఈ సంఘటన జరగడం చాలా బాధాకరం. దురదృష్టకరం.మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి మరో 100 మీటర్ల దూరంలో శోభయాత్ర ముగుస్తుందనగా ఘటన జరగడం దురదృష్టకరం కేబుల్ వైర్ ద్వారా కరెంట్ సరఫరా జరిగి ప్రమాదం జరిగినట్లుగా అధికారులు చెబుతున్నారు కలెక్టర్ ఆధ్వర్యంలో దర్యాప్తునకు ఆదేశాలు జారీ చేశాం దర్యాప్తు నివేదిక వచ్చాకా బాధ్యులపై చర్యలు తీసుకుంటాము గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కేబుల్ వైర్లు, కరెంటు తీగలపై స్పెషల్ డ్రైవ్ కు ఆదేశాలు జారీ చేశాం

## ఎంపీ వద్దిరాజు లేఖకు సానుకూలంగా స్పందించిన రైల్వే మంత్రి



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 18 :** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర రాసిన లేఖకు రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ సానుకూలంగా స్పందించారు. ఖమ్మం జిల్లా చింతకాని మండలం రామకృష్ణాపురం 107 రైల్వే లెవెల్ క్రాసింగ్ వద్ద అండర్ బ్రిడ్జి నిర్మించాల్సిన అవసరం గురించి ఎంపీ రవిచంద్ర ఈనెల 7వతేదీన సంబంధిత శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు లేఖ రాశారు. ఈ క్రాసింగ్ కారణంగా తమకు ఎదురవుతున్న ఇబ్బందుల గురించి రామకృష్ణాపురంకు చెందిన పలువురు ప్రముఖులు ఇటీవల ఎంపీ రవిచంద్రను కలిసి వినతిపత్రం ఇవ్వగా,ఈ విషయమై ఆయన రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు లేఖ రాయడం జరిగింది. దీనికి మంత్రి వెంటనే స్పందించి రవిచంద్రకు లేఖ ద్వారా బదులిచ్చారు. రామకృష్ణాపురం గ్రామ సమీపంలోని 107 లెవల్ క్రాసింగ్ వద్ద అండర్ బ్రిడ్జి (ఆర్వోబీ)నిర్మించాలనే అంశం తన శాఖ పరిశీలనలో ఉందని,అధికారులకు తగు ఆదేశాలివ్వడం జరిగిందని ఎంపీ రవిచంద్రకు రాసిన లేఖలో మంత్రి అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు. దీంతో, రామకృష్ణాపురం,దాని పరిసర గ్రామాల ప్రజలు తమ సంతోషం వ్యక్తం చేస్తూ ఎంపీ వద్దిరాజుకు హృదయపూర్వక ధన్యవాదాలు చెప్పారు.

## శ్రీ లక్ష్మీనారాయణ స్వచ్ఛంద సేవాసంస్థ వ్యవస్థాపకుడు, అధ్యక్షులు

# డాక్టర్ మణి మణి ఆనంద్ కుమార్‌కు పద్మ చక్ర అవార్డు 2025

- సినీ నటుడు బాబు మోహన్ చేతుల మీదుగా అందుకున్న సన్మానం సత్కారం





**ఖైరతాబాద్ ఆగస్టు 17 (నవభూమి ప్రతినిధి)-** తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో జిసిఎస్ వల్లూరి ఫౌడేషన్ 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమాంలో వివిధ రంగాల్లో విశిష్ట సేవలందిస్తున్న వారికి సిని, టివి సామాజిక సేవా కార్యకర్తలకు ,కవులకు, కళాకారులకు ,ప్రముఖలకు , అవార్డ్స్ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మహబుబ్ నగర్ పట్టణం సుభాష్ నగర్ చెందిన రక్త దాత అన్న దాత సామాజిక సేవా కార్యకర్త విజన్ నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్ అవార్డు గ్రహీత 2025, శ్రీ లక్ష్మీనారాయణ స్వచ్ఛంద సేవాసంస్థ వ్యవస్థాపకుడు, అధ్యక్షులు డాక్టర్ మణి మణి ఆనంద్ కూమార్ కు వివిధ సామాజిక సేవా రంగంలో గత ఇరవై సంవత్సరాలుగా నిస్వార్థతంగా విశిష్ట సేవా కార్యక్రమాల ను చేస్తున్నందుకు గాను ఈ సంస్థ వారు వారిని గుర్తించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తరుపున పద్మ చక్ర ఆవార్డు 2025 తో పాటు ఘనంగా సన్మానం సత్కారం సిని నటుడు బాబు మోహన్ ప్రముఖల చేతుల మీద గా తీసుకోవడం చాలా సంతోషకరమైన విషయం ఈ సందర్బంగా అవార్డ్ గ్రహీత అయిన మణి ఆనద్ కూమార్ మాట్లాడుతూ వల్లూరి ఫౌండేషన్ సంస్థ వారు నెను చేస్తున్న నిస్వార్థ సేవలను గుర్తించి ఈ అవార్డ్ ఇవ్వడం వల్ల నామీద ఇంకా మరింత బాధ్యత పెరిగిందని భావిస్తున్న భవిష్యత్లో కూడా నిరుపేద లకు నిరాశుయులకు అనాథలకు ఆకలితో ఉన్న వారికి మరింత సేవా కార్యక్రమాల ను కొనసాగిస్తానని ఈ సందర్భంగా తెలియ చెస్తుతున ఈ కార్యక్రమంలో సిని నటుడు బాబు మోహన్ దైవాఘన శర్మ సంస్థ ఫతినిధులు శ్రీనివాస రాజు ప్రముఖులు పాల్గొన్నారు

# సామాజిక విప్లవానికి తెలంగాణ ఆదర్శం

- సామాజిక న్యాయానికి, ధర్మానికి పాపన్న విగ్రహం పునాది
- సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు








**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 18 :** సామాజిక విప్లవానికి దేశంలోనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదర్శమని, సామాజిక న్యాయానికి కట్టుబడి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోనీ యావత్ క్యాబినెట్ నిర్ణయాత్మక మార్పులు తీసుకువచ్చిందని తెలిపారు. దేశంలో ఎక్కడా జరగని కుల గణన రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా చేపట్టి బీసీలకు స్థానిక సంస్థలు, విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదించి గవర్నర్ కు పంపామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ చర్య దేశంలోనే చర్చకు దారితీసింది, కేంద్రం అనివార్యంగా కులగనన చేపట్టాల్సిన పరిస్థితిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని వివరించారు. అనేక అడ్డంకులు ఉన్నప్పటికీ వాటన్నిటినీ అధిగమించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని ప్రతి బహుజనుడు ప్రతి గ్రామంలో విస్తృతంగా ప్రచారం చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కోరారు. బహుజన బిడ్డలు భవిష్యత్తులో ఫలాలు పొందేందుకు అందరూ సిద్ధంగా ఉండాలి ప్రజా ప్రభుత్వాన్ని గుండెల్లో పెట్టుకొని కాపాడాలని డిప్యూటీ సీఎం కోరారు. సర్దార్ సర్వాయి పాపన్న పోరాట మార్గం, పోరాట స్ఫూర్తి అందరికీ గుర్తుకు వచ్చే విధంగా సెక్రటేరియట్ ముందు భాగాన విగ్రహం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. సెక్రటేరియట్ ఎదురుగా పాపన్న విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయించడం స్ఫూర్తిదాయకం అన్నారు. సామాజిక న్యాయానికి, ధర్మానికి పాపన్న విగ్రహం పునాది అన్నారు. ఏమీ లేని రోజుల్లోనే పాపన్న అన్ని కులాలను కలుపుకొని అనుకున్నది సాధించారు వారి మార్గంలో మనందరం అడుగులు వేయాలి అన్నారు. విగ్రహ ఏర్పాటు, సెక్రటేరియట్ ఎదురుగా స్థలాన్ని ఇచ్చినందుకు సీఎం రేవంత్ రెడ్డికి రాష్ట్ర ప్రజలు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలపాలి అన్నారు. బీసీలకు రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి పని చేసింది కొన్ని రాజకీయ పార్టీలు రకరకాలుగా ప్రచారం చేస్తున్నాయి, వారికి స్పష్టంగా సందేశం ఇవ్వడం కోసం నిలబడిన ప్రజా ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రజలు గుండెల్లో పెట్టుకొని కాపాడాలి అన్నారు.

# రామకృష్ణాపురం రైల్వే బ్రిడ్జిపై కదలిక

■ ఎంపీ వద్దిరాజు లేఖకు రైల్వే మంత్రి స్పందన





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్ట్, 18:** చింతకాని మండలం రామకృష్ణాపురం 107 రైలు క్రాసింగ్ వద్ద బ్రిడ్జి నిర్మాణం పై కదలిక వచ్చింది. ఈ అంశం కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉందని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్.. రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కు తెలిపారు. ఈ మేరకు ఎంపీ రవిచంద్ర ఆగస్టు 7వ తేదీన రైల్వే మంత్రికి రాసిన లేఖలో.. రామకృష్ణాపురం గ్రామ సమీపంలోని 107 లెవల్ క్రాసింగ్ వద్ద బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ విజ్ఞప్తి చేశారు. తరచూ గేటు మూసి ఉంచడం వల్ల గ్రామస్తులు పడుతున్న ఇబ్బందులను రైల్వే మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనికి స్పందించిన రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్.. ఎంపీ రవిచంద్ర కు తిరిగి లేఖ రాశారు. చింతకాని మండలం రామకృష్ణాపురం 107 లెవల్ క్రాసింగ్ వద్ద ఆర్వోబీ నిర్మాణం కోరుతూ చేసిన వినతిపై సాధ్యాసాధ్యలను సంబంధించి సమగ్ర నివేదిక కోరుతూ రైల్వే ఉన్నతాధికారులు ఆదేశించడం జరిగిందని మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఆ లేఖలో బదులిచ్చారు. దీంతో రామకృష్ణాపురం వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ ఇబ్బందులను కేంద్రం దృష్టికి తీసుకెళ్లి.. బ్రిడ్జి నిర్మాణం దిశగా కృషి చేస్తున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కు కృతజ్ఞతలు తెలిపారు

# మాల మహానాడు గ్రేటర్ హైదరాబాద్ నాయకులు జై కుమార్ ఆహ్వానం



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 18 :** మాల మహానాడు గ్రేటర్ హైదరాబాద్ నాయకులు జై కుమార్ ఆహ్వానం మేరకు, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు గధమాండ్ల చెన్నయ్య అన్న భైండ్ల శ్రీనివాస్ సికింద్రాబాద్ నియోజకవర్గ అధ్యక్షులుగా నేతల రమేష్ ని, మహిళా అధ్యక్షురాలిగా కె.పి. రమాదేవిని, ఉపాధ్యక్షులుగా బురం నర్సింగరావుని, జనరల్ సెక్రెటరీగా బూడిద శ్రీకాంత్‌ని, సెక్రటరీగా సుదర్శి శేషయ్యని, జవాజి కుమార్‌ని, మహిళా సికింద్రాబాద్ ఉపాధ్యక్షురాలు ఉమాదేవిని, జనరల్ సెక్రెటరీగా పద్మ ని, మెట్టుగూడ డివిజన్ ప్రెసిడెంట్ గా శివకుమార్‌ని, సీతాఫల్మండి ప్రెసిడెంట్ గా ప్రదీప్ కుమార్‌ని, అడ్డగుట్ట డివిజన్ సెక్రటరీగా మోహన్‌ని, నియమిస్తూ నియామక పత్రాలు అందజేయడం జరిగింది, ఈ సందర్భంగా చెన్నయ్య మాట్లాడుతూ మన దేవుడు అంబేద్కర్ ఆలోచన విధానంతో ముందుకు సాగాలని, స్వర్గీయ శ్రీ పి. వి. రావు అడుగుజాడల్లో నడుస్తూ వర్గీకరణకు వ్యతిరేకంగా ఉద్యమించాలని చెప్పడం జరిగింది.

# యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలి

■ ఎమ్మెల్సీ నీలకంటి సత్యం, కాంగ్రెస్ యువ నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి

■ ఇబ్రహీంపట్నంలో రాజన్న ప్యామిలీ రెస్టారెంట్ ప్రారంభం



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 18 (నవభూమి ప్రతినిధి):** యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలని ఎమ్మెల్సీ నీలికంటి సత్యం, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డిలు సూచించారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని ఖానాపూర్ గేట్ సమీపంలో రాజన్న ప్యామిలీ రెస్టారెంట్ సోమవారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్యామిలీ రెస్టారెంట్ యజమానులు నీలశివరాజ్ గౌడ్, నాగరాజు లు ముఖ్యఅతిథులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కంబాలపల్లి గురునాథ్ రెడ్డి, నాయకులు జెనిగేవెంకటేష్ యాదవ్, కావాలి బుగ్గరాములు ముదిరాజ్, ఎడ్మ నరేందర్ రెడ్డి, కావలి శ్రీనివాస్ ముదిరాజ్, మాధగోని జంగయ్య గౌడ్, దూసరి బాల శివుడు గౌడ్, నీళ్ళ లింగంగౌడ్, లొంగరి యాదగిరి, పాలకుర్ల శేఖర్ గౌడ్, తాళ్ళశ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపాన్న గౌడ్ జయంతి వేడుకలు

### నివాళులు అర్పించిన గొట్టుముక్కల వెంకటేశ్వరరావు



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 18:** మొఘల్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా బహుజన వర్గాల కోసం పోరాడిన ధీరుడు, గోల్కొండ మహారాజ్ సర్దార్ సర్వాయి పాపాన్న గౌడ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి కూకట్పల్లి తూర్పు కమాన్ వద్ద పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గొట్టుముక్కల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఆయనతో పాటు డివిజన్ అధ్యక్షులు మేకల రమేష్, గూడెపు నాగరాజు, ముసలి బాలరాజ్, వినయ్ గౌడ్, ప్రభాకర్ గౌడ్, సత్తిగౌడ్ స్వరూప గౌడ్, రమణ, జ్యోతి తదితరులు పాల్గొని పాపాన్న గౌడ్ స్ఫూర్తిని స్మరించుకున్నారు.

# తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

## అధ్యక్షతన నేడు సచివాలయంలో సమీక్షా సమావేశం

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 18 :** రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం తరపున సామాజిక సంక్షేమ శాఖకు అందాల్సిన నిధుల విషయమై సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర ముఖ్య కార్యదర్శి సామాజిక సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీలతో కలిసి నిధులపై విస్తృత చర్చ జరిపి, అన్ని అంశాలను సమగ్రంగా సమీకరించి కేంద్ర ప్రభుత్వానికి సమర్పించడానికి నివేదిక సిద్ధం చేసినట్టు మంత్రి పేర్కొన్నారు. మంత్రి మాట్లాడుతూ, "గత ప్రభుత్వంలో దీనిపై సమీక్ష చేయకుండా గత పాలకులు నిర్లక్ష్యం చేయడంతో, కేంద్ర ప్రభుత్వం నుండి రావాల్సిన నిధులు రాక పేద ప్రజలకు అందాల్సిన అనేక సంక్షేమ కార్యక్రమాలు నష్టపోయాయి" అని తెలిపారు. అలాగే, "మంత్రి గా బాధ్యత చేపట్టిన తర్వాత ఒక దాని తర్వాత ఒకటి సమీక్షిస్తూ, సంక్షేమ పథకాలు ప్రజలకు ఏ విధంగా అందుబాటులోకి తేవాలి అనే అంశంపై ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించి నిర్ణయాలు తీసుకుంటున్నాను" అని తెలిపారు.

మంత్రి ప్రత్యేకంగా గురుకుల పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలనే దిశగా చర్యలు చేపడతామని, విద్యా విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం వహించరాదని స్పష్టం చేశారు. అలాగే, గురుకులాల్లో డైటింగ్ విషయంలో నాణ్యత ఉండాలని, దానికి కావాల్సిన నిధులు ప్రభుత్వం అందిస్తుందని మంత్రి హామీ ఇచ్చారు. త్వరలోనే ఢిల్లీ వెళ్లి కేంద్ర ప్రభుత్వానికి నివేదికను ప్రత్యక్షంగా సమర్పించి, రాష్ట్రానికి రావాల్సిన నిధులు త్వరితగతిన పొందేలా కృషి చేస్తామని మంత్రి అన్నారు

# జై స్వరాజ్ ట్రేడ్ యూనియన్స్ కౌన్సిల్ జెండా పండుగ

■ జెండా ఆవిష్కరించిన కాసాని శ్రీనివాసరావు గౌడ

■ తెలంగాణలో ప్రతి ఇంటిపై జెండా ఎగురవేస్తాం - గోలుకొండ రత్నం

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 18 :** జై స్వరాజ్ ట్రేడ్ యూనియన్స్ కౌన్సిల్ జెండా పండుగను రాష్ట్ర వ్యాప్తంగా ఆ సంఘ కార్మిక నాయకులు నిర్వహించనున్నారు. ప్రతి కార్మిక వాడ, సంస్థ, పరిశ్రమ, కార్మికుని ఇంటిపై జెండాను ఎగురవేసి కార్మికుల హక్కులు, సంక్షేమం తదితర అంశాలపై అక్కడ చర్చించనున్నారు. జై స్వరాజ్ ట్రేడ్ యూనియన్స్ కౌన్సిల్ జెండాను జై స్వరాజ్ పార్టీ జాతీయ అధ్యక్షుడు కాసాని శ్రీనివాసరావు గౌడ హైదరాబాద్లోని మెట్టుగూడలో ఉన్న జై స్వరాజ్ పార్టీ కార్యాలయంలో జేఎస్టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు గోలుకొండ రత్నం, పార్టీ జాతీయ కార్యదర్శి ఆర్ ఎస్ జే థామస్, జేఎస్టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుగూరు శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శులు మాటూరి కృష్ణ మోహన్, గోలుకొండ లక్ష్మీనారాయణతో పాటు పార్టీ నాయకులు పరుశురాం, వెంకట ప్రభు, ఆనంద్ తదితరులతో కలిసి ఆవిష్కరించారు. కార్మికుల హక్కుల కోసం జై స్వరాజ్ పార్టీ పోరాడుతున్నదని, అసంఘటిత కార్మికులు, కార్మికులు, రైతు కూలీల సమస్యలను ప్రభుత్వాలు పరిష్కరిస్తే పేదరిక నిర్మూలనకు దారులు పడతాయని ఈ సందర్భంగా మాట్లాడిన జై స్వరాజ్ పార్టీ అధినేత కాసాని శ్రీనివాసరావు గౌడ పేర్కొన్నారు. కార్మికుల హక్కుల కోసం పోరాటాలు చేస్తూ ప్రతి కార్మికుని ఇంటిపై జెండాను ఎగురవేసి జెండా పండుగ నిర్వహిస్తామని జేఎస్టీయూసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గోలుకొండ రత్నం తెలిపారు. ఈ కార్యక్రమం నిరంతర ప్రక్రియని, తెలంగాణలో ప్రతి పల్లెలో జెండా ఎగురవేస్తామని ఆయన అన్నారు.



## ముత్యాలమ్మ, పోతురాజు విగ్రహ ప్రతిష్ఠాపనలో కాంగ్రెస్ నాయకులు





**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 18 (నవభూమి ప్రతినిధి):** మాల్ గ్రామపంచాయతీ పరిధిలోని మార్కెట్లో బేడ బుడిగ జంగాల కాలనీలో శ్రీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ, పోతురాజు మూల విగ్రహ స్థిర యంత్ర ప్రతిష్టాపన పూజా కార్యక్రమం, హెూమం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాల్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ చిన్నోళ్ల పద్మజ జహంగీర్, యాచారం మండలం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ ముదిరాజ్, ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ ఉపాధ్యక్షులు గొల్లపల్లి భాస్కర్ గౌడ్, యాచారం మండలం కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి సపావట్ కిషన్, మాజీ వార్డు సభ్యులు దేరంగుల కృష్ణ, కడమంచి యాదమ్మ జంగయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండ్లపల్లి మురళి, బేడ బుడిగ జంగాల అధ్యక్షులు కడమంచి రాజు, ఉఫాధ్యక్షులు ఆనరాశి రాజు, ప్రధాన కార్యదర్శి ఆనరాశి శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ ఆన రాశి మురళి, కోశాధికారి కడమంచి శివ, మిరియాల రమేష్, ఆనరాశి రాజు, ఇప్ప అంజి, మోతె మహేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో బీసీలు బలమైన శక్తిగా ఆవిర్భవించాలి



**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి-** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో బీసీలు బలమైన శక్తిగా ఆవిర్భవించాల్సిన అవసరం ఎంతైనా ఉందని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీతా రాము యాదవ్ పేర్కొన్నారు. సోమవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా గౌతమ్ నగర్ డివిజన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కార్పొరేటర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేకల రాము యాదవ్, బైరు అనిల్, కృష్ణ గౌడ్, నర్సింగ్ రావు, కిట్టు, నగేష్ నగేష్ గౌడ్,సూర్య ప్రకాశ్, బాచి , శ్రీరామ్ యాదవ్,గణేష్ నాయక్ సిద్దులు, తదితరులు ఉన్నారు

## కుత్బుల్లాపూర్‌లో ఘనంగా
# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలు





**కుత్బుల్లాపూర్ - ఆగస్టు 18:(నవభూమి ప్రతినిధి)** సూరారం కాలనీ తెలుగు తల్లి నగర్ లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకల్లో పాపన్న విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించిన మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డిఈ సందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడుతు. పీడిత జనుల కోసం, బహుజనుల ఆత్మగౌరవం కోసం తన సర్వస్వాన్ని ధారబోసిన మహాయోధుడు సర్వాయి పాపన్న అన్నారు. నిరంకుశ పాలనకు ఎదురొడ్డి,అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన పాపన్న గౌడ్ తెలంగాణ లో పుట్టడం మనందరికి గర్వకారణం. సామాజిక, రాజకీయ సమానత కోసం కృషి చేసిన బహుజన వీరుడు సర్వాయి పాపన్న పోరాటస్ఫూర్తిని భావితరాలకు అందించాలనే ఉద్దేశంతోనే గత కేసీఆర్ ప్రభుత్వం సర్దార్ సర్వాయి పాపన్న జయంతి, వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించడం జరిగింది.సామాజిక విప్లవకారుడు సర్దార్ సర్వాయి పాపన్న గొప్పతనాన్ని స్మరించుకుంటూ. అందరు అతని అడుగుజాడల్లో నడవాలని సూచించారు.ఈ కార్యక్రమం లో సర్వాయి పాపన్న గౌడ సంఘ సభ్యులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. దుండిగల్ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానీకి పూలమాల వేసి నివాళు లర్పించారు. దీంట్లో ముఖ్యఅతిథిగా టిపిసిసి ప్రచార కమిటీ సభ్యులు ఎల్ నర్సింగ్ గౌడ్, ఎల్ బిక్షపతి గౌడ్ టీ పాండుగౌడ్ ఎల్ సుధాకర్ గౌడ్, బి నర్సింగ్ గౌడ్ ఈ శ్రీనివాస్ గౌడ్ ఏ శ్రీధర్ గౌడ్ పాల్గొని నివాళు లుఅర్పించడంజరిగింది.సుభాష్ నగర్ డివిజన్ సూరారం తెలుగు తల్లి నగర్సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి సందర్భంగా ఎంఎస్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన జయంతి వేడుకల్లో పాల్గొన్న మేడ్చల్ ఫిషరీస్ కమిటీ చైర్మన్ మన్నే రాజు సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణసుభాష్ నగర్ డివిజన్ సూరారం కాలనీ తెలుగు తల్లి నగర్ లో కౌండిన్య మహాముని గౌడ సంఘం ప్రెసిడెంట్ ఎం.ఎస్.ఆర్ ఆధ్వర్యంలో జరిగిన సర్వాయి సర్దార్ పాపన్న గౌడ్ జయంతి వేడుకల్లో పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మన్నె రాజు సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, సుభాష్ నగర్ డివిజన్ గౌడ సంఘం అధ్యక్షులు సతీష్ గౌడ్, దూలపల్లి పిఎస్ డైరెక్టర్ సత్యనారాయణ యాదవ్ నాయకులు తారా సింగ్ నాయక్, శ్రీనివాస్ గౌడ్, కరాటే శంకర్, కరాటే శీను, నాగేష్ రెడ్డి, రాధాకృష్ణ, శ్యామ్, బద్రి, శివ, ప్రసాద్ రాజు, లక్ష్మణ్, నారాయణ , రాపాక వెంకటేశ్వరరావు, బొంతు వెంకటేశ్వరరావు, నిరంజన్ , మేస్త్రి నరసింహ మరియు కౌండిన్య మహాముని గౌడ సంఘం అధ్యక్షుడు ఎంఎస్ గౌడ్ విత్తనాలవెంకటేశ్వరరావు గౌడ్, పవన్ గౌడ్, సుబ్బారావు గౌడ్, రమణ గౌడ్, ఏడుకొండల గౌడ్, నాగయ్య గౌడ్, సాయి కుమార్ గౌడ్ , దుర్గారావు గౌడ్, రాజశేఖర్ గౌడ్ పలువురు నాయకులు ఈ కార్యక్రమంలో తదితరులు బస్తి పెద్దలు పాల్గొన్నారు.బహుజన రాజ్య స్థాపకుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతిలి కార్యక్రమం, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఘనపురం గ్రామ గౌడ సంఘం నాయకుల ఆధ్వర్యంలో సంఘం భవనం వద్దఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్ హాజరై శ్రీ సర్దార్ సర్దార్ పాపన్న గౌడ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మహేష్ గౌడ్ మాట్లాడుతు బహుజన ఆత్మ గౌరవానికి,ధీరత్వానికి ప్రతీక గా నిలిచి సబ్బండ వర్గాలకు రాజకీయ, సామాజిక సమానత్వం కోసం కృషి చేసి కుల,మతాల వివక్ష లేకుండా అన్ని వర్గాలు రాజ్యాధికారంలో భాగ స్వామ్యం కావాలనే సంకల్పం తో, సమ,సమాజ ప్రజాస్వామిక స్ఫూర్తితో పోరాడిన ధీరుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ని అన్నారు.కార్యక్రమం లో గౌడ సంఘం నాయకులు వేముల భాస్కర్ గౌడ్,వేముల పరమేష్ గౌడ్,వేముల గోవర్ధన్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ వేముల పరమేష్ గౌడ్,మాజీ వార్డు సభ్యులు వేముల శంకర్ గౌడ్, ఘనపురం కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు వేముల రాజు గౌడ్, గౌడ సంఘం మాజీ అధ్యక్షులు తాటికొండ మల్లేష్ గౌడ్,వేముల రమేష్ గౌడ్, వేముల ప్రవీణ్ గౌడ్,వేముల మనిశరణ్ గౌడ్, మండల శరత్ గౌడ్, తాటికొండ మణి గౌడ్,వేములవంశీగౌడ్ పా ల్గొన్నారుఈరోజు ఘట్కేసర్ మున్సిపాలిటీ లో సర్దార్ పాపన్న గౌడ్ 375 వ జయంతి ని ఘట్కేసర్ గౌడ సంఘం అధ్యక్షులు మదనగిరి సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు బండారి శ్రీనివాస్ గౌడ్ . ఏనుగు సుదర్శన్ రెడ్డి ఘట్కేసర్ సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి రామిరెడ్డి . డైరెక్టర్ రేసు లక్ష్మారెడ్డి . మాజీ చైర్మన్లు సారా శ్రీనివాస్ గౌడ్ . డొంకిని బిక్షపతి గౌడ్ . మున్సిపాలిటీ వైస్ చైర్మన్ పలుగుల మాధవ రెడ్డి . మాజీ కౌన్సిలర్లు. మాజీ సర్పంచులు. మాజీ ఎంపిటిసిలు. జేఏసీ కన్వీనర్ మారం లక్ష్మారెడ్డి . ఎమ్మార్పీఎస్ నాయకులు. కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్ . ఘట్కేసర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమేష్ . ఘట్కేసర్ మున్సిపాలిటీ బిజెపి పార్టీ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి . తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేముల సంజీవ గౌడ్ . మైనార్టీ నాయకులు అబ్దుల్ అజీజ్ అన్ను బాయ్ క్రిస్టియన్ అధ్యక్షులు కృపానిధి గౌడ సంఘం నాయకులు. అన్ని పార్టీల నాయకులు. పోచారం మున్సిపాలిటీ నాయకులుమహిళా మణులు. గౌడ సంఘం కుటుంబ సభ్యులు. అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## పట్నంలో ఘనంగా పాపన్న గౌడ్ జయంతి వేడుకలు







**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 18 (నవభూమి ప్రతినిధి):** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను ఇబ్రహీంపట్నంలో సోమవారం గౌడ కులస్తులు ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ కేంద్రంలో గౌడ కులస్తులు భారీ ర్యాలీ నిర్వహించి, చెరువు కట్టపైనున్న పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ బహుజన ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని పేర్కొన్నారు. పీడిత జనుల కోసం, బహుజనుల ఆత్మగౌరవం కోసం తన సర్వస్వాన్ని దారబోసిన మహాయోధుడు పాపన్న అని కొనియాడారు. నిరంకుశ పాలనకు ఎదురొడ్డి, అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన పాపన్న గౌడ్ తెలంగాణలో పుట్టడం మనందరికి గర్వకారణమన్నారు. సామాజిక, రాజకీయ సమానత కోసం కృషి చేసిన బహుజన వీరుడు సర్వాయి పాపన్న పోరాటస్ఫూర్తిని భావితరాలకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు, గౌడ కులస్తులు పాల్గొన్నారు



# అనాథాశ్రమం నుంచి అదృశ్యమైన బాలుడు.. దర్యాప్తు చేస్తున్న కేపీహెచ్బీ పోలీసులు



**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 18:** కెపిహెచ్బి పోలీస్ స్టేషన్ పరిధిలో 15ఏళ్ల బాలుడు అదృశ్యమైన ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే%ొ% కేపీహెచ్‌బీ రోడ్ నెం.2లోని ఈడబ్ల్యూఎస్-107లో నివసిస్తున్న బి.సంధ్యారాణి గతంలో ఒక అనాథాశ్రమం నడిపేవారు. ప్రస్తుతం ఆ అనాథాశ్రమాన్ని మూసివేసినా, నాలుగు రోజుల క్రితం ఒక వ్యక్తి తనతో పాటు 15 ఏళ్ల బాలుడు నైతిక్ సింగ్‌ను తీసుకుని వచ్చారు. బాలుడి తల్లి అనిత గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. చూసుకునే వారు లేరు. బాలుడు చెడు అలవాట్లకు లోనవుతున్నాడు. కనుక 15 రోజులు మీ వద్ద ఉంచండి అని వేడుకున్నాడు. దీంతో సానుభూతితో బాలుడిని తన వద్ద ఉంచుకున్నారు. అయితే ఆగస్టు 17వ తేదీ రాత్రి 9.30 గంటల సమయంలో నైతిక్ సింగ్ అనాథాశ్రమం నుంచి ఎవరికి చెప్పకుండా వెళ్లిపోయాడు. వెళ్ళే సమయంలో తనతో పాటు ఒక ఐఫోన్, ఛార్జర్, గొడుగు, స్కేటింగ్ బైక్ కూడా తీసుకెళ్లాడు. విషయం గమనించిన సంధ్యారాణి వెంటనే బాలుడి తల్లి, అతడి మామకు సమాచారం ఇచ్చారు. వారిద్దరూ పోలీసులకు ఫిర్యాదు చేయమని సూచించడంతో కేసు నమోదు చేశారు. గతంలో కూడా ఈ బాలుడు తన తల్లి వద్ద నుంచి పారిపోయిన సంఘటన ఉన్నట్టు పోలీసులు తెలిపారు. కెపిహెచ్బి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసి, ఎస్ఐ శ్రీలత దర్యాప్తు చేస్తున్నారు.

# కోప్ స్టాక్ ఎక్స్ఛేంజ్ కాన్సెప్ట్‌ను భారతదేశం ప్రభుత్వం, సహకర ధర్మ పీతం ధర్మ పింగాటం విజయవంతం



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 18 :** అన్ని సి ఎం ఎస్, కోప్. మంత్రులు, సహకార నాయకులందరూ యూనియన్ ప్రభుత్వాన్ని ఆకట్టుకున్నారు. వారి మార్గంలో ఈ కారణంగా కోప్. స్టాక్ ఎక్స్చేంజ్ కాన్సెప్ట్, ఇది జాతీయ కూప్‌లో ఉంది. పాలసీ ముసాయిదా పత్రం, తుది జాతీయ కూప్‌లో తొలగించబడింది. పాలసీ -2025 యూనియన్ హెూమ్, సహకార మంత్రి శ్రీ అమిత్ షా జీ గత వారం విడుదల చేశారు. సహకర ధర్మ పీతం ప్రి అమిత్ షా అన్ని సహచరుల అభినందనలు.సహకర ధర్మ పోరటం అన్ని రాజకీయ పార్టీలను ఆకట్టుకోవలసి వచ్చింది, ఈ చర్యల నుండి ఆందోళన విభాగాలను తొలగించడానికి- సంబరపు భోమాయా వ్యవసస్తపక్ ధర్మకార్తా

# ఉత్సాహభరితంగా సాగిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- మల్కాజిగిరి జడ్పీ బాలికల పాఠశాల సందడి
- 25 ఏళ్ల నాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్న విద్యార్థులు
- అప్పటి ఉపాధ్యాయులకు పాదాభివందనాలు చేసి ఆశీర్వాదం తీసుకున్న విద్యార్థులు
- ఆటపాటలతో సందడి చేసిన విద్యార్థులు










**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి :** మల్కాజిగిరి జిల్లా పరిషత్ బాలికల పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జడ్పీ స్కూల్ ఆవరణలో ఉత్సాహంగా , ఉల్లాస భరితంగా కొనసాగింది. 25 ఏళ్ల క్రితం కలసి చదువుకున్న అప్పటి విద్యార్థులు ఇప్పటి నడివయక్సులు దాదాపు 70 మంది ఒకే చోట కలిసి చిన్నప్పటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. ప్రస్తుతం చేస్తున్న పని కుటుంబ విషయాలు వంటివి చర్చించుకుని ఒకరి ఫోన్ నెంబరు మరొకరు తీసుకొని ఒక వాట్సాప్ గ్రూపు గా మళ్లీ మన కలయిక చివరి వరకు కొనసాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమం మొదలు కాగానే తమకు చిన్నప్పుడు విద్యాబుద్ధులు నేర్పించిన పాఠశాల ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి వారికి పాదాభివందనం చేసి వారి ఆశీర్వాదాలు పొందారు. 2000-2001 వ సంవత్సరములో పదవ తరగతి పరీక్షలు కాగానే ఎవరి దారిన వారు వెళ్లిన తర్వాత మళ్లీ రెండున్నర దశాబ్దాల అనంతరం ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో కలుసుకోవటం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. అప్పట్లో " ఏ ", "బి " సెక్షన్ల కు సంబంధించిన 105 మంది విద్యార్థులు ఒకే చోట విద్యాభ్యాసం చేసిన చిన్ననాటి జ్ఞాపకాలను ప్రతి ఒక్కరూ నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా అప్పట్లో వారు కూర్చున్న తరగతి గదులను పరిశీలించి భావోద్వేగాలకు గురయ్యారు. భవాని ,ఎన్ సునీత హారిక ,మాధవి ,ప్రేమలత ,సంగీత ,రాజ్యలక్ష్మి ,ఏ అనిత ,మయూరి, భబిత పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని చాలా రోజులు శ్రమించి కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అప్పటి ఉపాధ్యాయులు వినోద్ గణేష్, కరుణ, బ్లాండియా జయమాని ,వసంత ఉషారాణి, చంద్రప్రభ , జీనత్ , అమ్మాజీ , విజయ రావు, శ్రీనివాస్ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రసంగించారు. అనంతరం నడివయస్కులంతా ఆటపాటలతో సందడి చేశారు

# వినాయక మండపాల వద్ద భద్రతా చర్యలు తప్పనిసరి

- కూకట్‌పల్లి సీఐ పీ.వి. వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో ఎన్‌కెఎన్‌ఆర్ గార్డెన్‌లో సమావేశం





**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 18:** వినాయక మండపాల ఏర్పాట్లపై కూకట్పల్లి మున్సిపల్, పోలీసు అధికారులు అవగాహన కార్యక్రమం చేపట్టారు. కూకట్పల్లి సీఐ పీ.వి. వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో ఎన్‌కెఎన్‌ఆర్ గార్డెన్‌లో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జనంపల్లి పురేందర్ రెడ్డి మాట్లాడుతూ, వినాయక మండపాల దగ్గర మున్సిపల్ అధికారులు ప్రతిరోజూ శుభ్రపరిచే పనులు చేయడంతో పాటు బ్లీచింగ్ పౌడర్ వేయాలని సూచించారు. నిమజ్జనం రోజున విద్యుత్ వైర్లు వేలాడుతూ ఉండటం వలన ప్రమాదం సంభవించే అవకాశం ఉందని, ఆ రోజు విద్యుత్ శాఖ అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు. వివిధ శాఖల అధికారులు నిమజ్జనం రోజున నిర్వాహకులకు పూర్తి సహకారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి ఆహ్వానించిన కూకట్పల్లి సీఐ వెంకటసుబ్బయ్య, ఎస్సై చంద్రశేఖర్‌తో పాటు ఇతర అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఎస్. శ్రీధర్ రావు, జి. ప్రసాద్, ఉత్తమ్ చౌదరి, సూర్యనారాయణ, వినాయక యూత్ కమిటీ సభ్యులు నందు, రిత్విక్, రోహిత్, సాయి భార్గవ్ తదితరులు పాల్గొన్నారు

# డిమాండ్ల సాధనకు 21న ఎంపీడీవో ఆఫీస్ ముందు ధర్నా

**గుండాల ఆగస్టు 18 నవభూమి:** సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ( ప్రజాపంథా) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆగస్టు 21న ఎంపీడీవో కార్యాలయాల ముందు ధర్నా కార్యక్రమాన్ని చేపట్టాలని ఇచ్చిన పిలుపులో భాగంగా గుండాల మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని సిపిఐ ( ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) ఇల్లందు డివిజన్ కార్యదర్శి ఈసం శంకర్, జిల్లా నాయకులు వాంకుడోత్ అజయ్, ఆ పార్టీ మండల కార్యదర్శి కొమరం శాంతయ్య లు పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత 18 నెలలుగా గ్రామపంచాయతీలకు నిధులు లేక పారిశుద్ధ్య పనులు మురికి కాలువలు శుభ్రం చేయక, గ్రామాల్లో వీధిలైట్లు పెట్టక గ్రామాలు అంధకారంలో ఉంటున్నాయని వారన్నారు. వర్షాకాలం కావడంతో గ్రామాల్లో శానిటేషన్ చేయించక, మురికి కాలువలు శుభ్రం చేయించక దోమలు పెరిగిపోయి దోమ కాటికి గురై అనేక మంది ప్రజలు విష జ్వరాల బారిన పడి హాస్పటల్ పాలు అవుతున్నారని వారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలకు పెండింగ్ లో ఉన్న బిల్లులను ఇవ్వాలని గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించి పారిశుద్ధ్య శానిటేషన్ తదితర పనులు చేయించాలని వారు డిమాండ్ చేశారు. పై డిమాండ్ల సాధన కొరకు ఆగస్టు 21న గుండాల మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ముందు జరిగే ధర్నా కార్యక్రమానికి ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ నాయకులు తెల్లం రాజు, కోడూరీ జగన్, పూనెం మంగయ్య, పూనెం లక్ష్మయ్య, మోకాళ్ళ ఆజాద్, వూకె బాబు, ఎట్టి రాంబాబు, సనప కిసెందర్, కుంజ కృష్ణ, ధరావత్ వాగ్యా, చీమల రమేష్, పూనెం ప్రభాకర్, ఈసం నాగేష్, మోకాల పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న జయంతి వేడుకలు



**ఉప్పల్, నవభూమి, ఆగస్టు 18–** చిల్కానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న 375వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ ఇంచార్జి ఆకిటి ఆగం రెడ్డి మ మాట్లాడుతూ నిరంకుశత్వాన్ని ఎదిరించిన ఆత్మగౌరవ ప్రతీక బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలను కాంగ్రెస్ పార్టీ అధికారికంగా జరపడం, అదే విదంగా ట్యాంక్ బండ్ దగ్గర బోట్స్ క్లబ్ పక్కన పాపన్న గౌడ్ విగ్రహ ఏర్పాటుకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి భూమి పూజ నిర్వహించడం హర్షించదగిన విషయం తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ బజార్ జగన్ గౌడ్, రఘుపతి రెడ్డి, కొంపల్లి బాలరాజ్, మహేందర్ ముదిరాజ్, అమరేశ్వరి, సుశీల, ప్రేమలత, శ్రీ రాములు, శంకర్, కిరణ్ రమేష్, జంగయ్య జగదీష్, రమేష్ గౌడ్ ,రాము గౌడ్ బహుజన నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాచరికంలో వికసించిన సామ్యవాద గొంతు సర్దార్ పాపన్న

### బహుజన ఉద్యమాలకు స్ఫూర్తి సర్వాయి పాపన్న : నేర్థం, గజ్జెల



**ఉప్పల్, నవభూమి, ఆగస్టు 18–** గౌడ సంఘం ప్రతినిధులు నెర్థం భాస్కర్ గౌడ్, గజ్జెల సత్యరాజ్ గౌడ్, బుత్కురి నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న 375వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన పలువురు ప్రముఖులు పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ బహుజన విప్లవ వీరుడు, ఢిల్లీ పీఠాన్ని గడగడలాడించిన తొలి తెలుగు తేజం, గోల్కొండ కోటపై మొగలాయిల పెత్తనాన్ని ధిక్కరించిన ధీశాలి. ఔరంగజేబుకే ముచ్చమటలు పట్టించిన పోరాట యోధుడుని. పేదల పాలిట ఆపద్బాంధవుడు సమసమాజ స్థాపన సాధనకు ప్రాణాలను పణంగా పెట్టిన వీరుడు, రాజరికంలో వికసించిన సామ్యవాద గొంతుక సర్దార్ సర్వాయి పాపన్నని కొనియాడుతూ, ఆయన సేవలను, పోరాట గాధలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతం, స్థానిక కార్పొరేటర్ బనాల గీత ప్రవీణ్ ముదిరాజ్, బజారు జగన్ గౌడ్, గోపు సదానంద్, మాల సంఘం అధ్యక్షులు శేఖర్ మాస, తెలంగాణ జాగృతి అధికార ప్రతినిధి శ్రీకాంత్ గౌడ్, తెలంగాణ సంపత్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కొంపల్లి రవీందర్ ముదిరాజ్, అయిలి మధు గౌడ్ పలువురు ప్రజాప్రతినిధులు, పలు రాజకీయ, కుల సంఘాల నాయకులు హాజరై పాపన్నకు ఘన నివాళి అర్పించారు.

## జేఎన్‌టీయూహెచ్ ఇంజినీరింగ్ కళాశాలలో

# ఫ్రెషర్స్‌కి ఓరియంటేషన్ ప్రోగ్రామ్

- ముఖ్య అతిథిగా జేఎన్‌టీయూహెచ్ వైస్ ఛాన్సలర్ డాక్టర్ టి. కిషన్ కుమార్ రెడ్డి





**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 18:** జేఎన్‌టీయూహెచ్‌కు చెందిన యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, సైన్స్ అండ్ టెక్నాలజీ లో సోమవారం ఓరియంటేషన్ ప్రోగ్రామ్ 2025 ఘనంగా జరిగింది. మొదటి సంవత్సరం బీటెక్ విద్యార్థులకు స్వాగతం పలుకుతూ ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.వి. నరసింహ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జేఎన్‌టీయూహెచ్ వైస్ ఛాన్సలర్ డాక్టర్ టి. కిషన్ కుమార్ రెడ్డి, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, సైన్స్ అండ్ టెక్నాలజీ లో ప్రవేశం పొందిన ఫ్రెషర్స్ కృషిని అభినందించారు. కొత్త అభ్యాస నమూనాకు అనుగుణంగా కాన్సెప్ట్‌లు, లాబొరేటరీ లెర్నింగ్, ఇండస్ట్రీ ఇంటర్న్‌షిప్‌లు, టెక్నికల్ రైటింగ్‌లపై దృష్టి సారించాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ప్రస్తుత గ్లోబల్ పరిణామాలను దృష్టిలో ఉంచుకుని ఉద్యోగాల కోసం వెతకడం కంటే వ్యవస్థాపకతను అనుసరించాలని, సమాజ సమస్యలను పరిష్కరించే డిమాండ్ ఆధారిత పరిశోధనలు చేయాలని సూచించారు. అనంతరం మరో గౌరవ అతిథి జేఎన్‌టీయూహెచ్ రెక్టర్ డాక్టర్ కె. విజయకుమార్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు అభ్యాసం పట్ల ఆసక్తిని పెంపొందించుకోవడంతో పాటు, తల్లిదండ్రులు తమ వార్డుల పురోగతిని క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని కోరారు. అదేవిధంగా గౌరవ అతిథిగా హాజరైన జేఎన్‌టీయూహెచ్ రిజిస్ట్రార్ డాక్టర్ కె. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ,యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, సైన్స్ అండ్ టెక్నాలజీ విద్యార్థుల కోసం అభ్యాస దేవాలయం గా నిలిచిందని, అందుబాటులో ఉన్న సౌకర్యాలను, అధ్యాపకుల నైపుణ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఫ్రెషర్స్‌ను సి ర్ సి చైర్‌పర్సన్ డాక్టర్ వి. పార్వతి ఆహ్వానిస్తూ, కళాశాల విద్యా నిబంధనలను వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎ. రఘురామ్ వివరించారు. ప్రిన్సిపల్ కళాశాలలోని అధ్యాపకులు, విభాగాలు, మౌలిక వసతులపై సమగ్ర అవగాహన కల్పించారు. అలాగే, విద్యార్థులకు అకాడమిక్ క్లబ్‌లను పరిచయం చేశారు. ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసిన అనంతరం సీనియర్ విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు.

## వినాయక మండపాలపై వివిధ శాఖల సమన్వయ సమావేశం

- కూకట్ పల్లి ఎన్‌కెఎన్‌ఆర్ గార్డెన్స్‌లో జోన్ కమిషనర్, బాలానగర్ డీసీపీ ఆధ్వర్యంలో సమావేశం
- హాజరైన వివిధ శాఖల అధికారులతో పాటు గణేశ్ మండపాల నిర్వాహకులు
- పండుగ శాంతియుతంగా జరగేందుకు పోలీసుల ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు






**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 18:** గణేశ్ నవరాత్రుల సందర్భంగా సమయం దగ్గర పడడంతో మండపాల ఏర్పాట్లపై అధికారులు అప్రమత్తమయ్యారు. ఈ క్రమంలో కూకట్ పల్లి ఎన్‌కెఎన్‌ఆర్ గార్డెన్స్‌లో జోన్ కమిషనర్ అపూర్వ చౌహాన్, బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్ ల ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులతో పాటు గణేశ్ మండపాల నిర్వాహకులతో సమన్వయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మండపాల దగ్గర పరిశుభ్రత, విద్యుత్ వైర్ల భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, శానిటేషన్ వంటి అంశాలపై చర్చ జరిగింది. నిమజ్జనం రోజున ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జోన్ కమిషనర్ సూచించారు. మున్సిపల్ అధికారులు మండపాల వద్ద ప్రతిరోజూ శుభ్రపరిచే పనులు చేయడంతో పాటు బ్లీచింగ్ పౌడర్ వేయాలని, విద్యుత్ శాఖ అధికారులు వైర్లు సడలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. పండుగ శాంతియుతంగా జరగేందుకు పోలీసులు ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారని బాలానగర్ డీసీపీ స్పష్టం చేశారు. ట్రాఫిక్ సౌకర్యం కోసం ప్రత్యేక బృందాలు నియమిస్తున్నామని, నిమజ్జనం రోజున విభాగాలన్నీ నిర్వాహకులకు సహకరించాలని సూచించారు. సమావేశంలో కూకట్పల్లి సీఐ వెంకటసుబ్బయ్య, ఎస్సై చంద్రశేఖర్, మున్సిపల్, విద్యుత్, ట్రాఫిక్ శాఖల అధికారులు, గణేశ్ మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## రుద్రాభిషేకంలో పాల్గొన్న రావుల శేషగిరి

**కుత్బుల్లాపూర్– ఆగస్టు 18:(, నవభూమి ప్రతినిధి)**నియోజక వర్గం వల్లభాయ్ పటేల్ నగర్ వాస్తవ్యులు కుత్బుల్లాపూర్ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు శ్రీనివాసులు గుప్తా మానస సరోవర యాత్ర సంపూర్ణంగా ముగించుకున్న సందర్భంగా తన నివాసంలో రుద్రాభిషేకం పూజ జరిపించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా .బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి దంపతులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో పవన్ గుప్తా, ఆకుల ప్రసాద్, పుప్పాల నాగరాజు, బీరెల్లి వేణుగోపాల గుప్తా, ఆకుల ప్రభాకర్ గుప్తా, జగదీష్ గుప్తా, బీరెల్లి చంద్రశేఖర్, తోట బిక్షపతి, పేరెళ్ల శ్రీనివాస్, ఈపూరి మహేష్, ఉప్పలయ్య, మల్యాల లక్ష్మణ్, శేఖర్ తదితర నాయకులు పాల్గొన్నారు



# ఆపదలో చేయూత: సీఎం సహాయనిధి: నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ - ఆగస్టు 18:(నవభూమిప్రతినిధి)** నియోజకవర్గంలోని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిజాంపేట్ వాసులు ఎన్ . సంజీవ్ కుమార్ గారు గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతు ఇంస్టిట్యూషన్ హాస్పిటల్ లో చికిత్స పొందుటకు ఆర్థిక స్థోమత లేదు అని తెలుసుకున్న .కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి వెంటనే స్పందించి ఇన్మంచార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా బాధితుడికి శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 5,00,000/- ల సీఎం సహాయనిధి - ఎల్వోసీ ని మంజూరి చేయించారు. రూ 5,00,000.అయిదు లక్షల రూపాయలు మంజూరి పత్రాలను ఎన్ . సంజీవ్ కుమార్కి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి గారు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పాల కృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సంజీవ్ రెడ్డి, కొలన్ రాజశేఖర్ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి, రజాక్, సమీర్ ఖాన్, అమీర్, షఫీ, శంకర్, అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయం సాధనకై కృషి చేయాలి



**మేడ్చల్ - ఆగస్టు 18:(నవభూమి ప్రతినిధి)** తెలంగాణ పోరాట యోధుడు, బహుజనుల ముద్దుబిడ్డ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో పాపన్న చిత్రపటానికి ఘనంగా పూలమాలలు వేసి,మాజీ ప్రజాప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొన్నారు. మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ మాట్లాడుతూ, సామాన్య కల్లు గీత కుటుంబంలో జన్మించిన పాపన్న, మొఘల్ చక్రవర్తులు, జాగీర్దార్ల నిరంకుశ పాలనను ఎదిరించిన అసామాన్యుడుఅని కొనియాడారు. స్థానిక నాయకులు, వివిధ శ్రేణుల నాయకులు పాల్గొన్న ఈ సందర్భంగా పాపన్న గౌడ్ కు ఘనమైన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, బోడుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి విశ్వం గుప్త ,మాజీ కార్పొరేటర్లు దానగళ్ల యాదగిరి ,సుమన్ నాయక్ ,చీరాల నర్సింహా, శ్రీధర్ గౌడ్ నత్తి మైసయ్య పాల్గొన్నారు

# గౌడ్ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

**అన్నపురెడ్డిపల్లి ఆగస్టు 18 నవభూమి:** తెలంగాణ ధీరత్వానికి, ప్రతీక, బడుగు వర్గాల, ఆత్మగౌరవ పతాక, సామాజిక- రాజకీయ సమానత్వమే, మూల సూత్రంగా, గోల్కొండ ను ఏలిన, తొలి బహుజన చక్రవర్తి, శ్రీ శ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న 375 వ జయంతి సందర్భంగా అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని, గౌడ సంఘం, మరియు, గ్రామస్తులు, వారి చిత్రపటానికి పూలమాలలు వేసి, కేక్ కటింగ్ చేయడం జరిగింది,,, వారిని తలుచుకుంటూ వారికి ఘన నివాళులర్పించడం జరిగింది.

# తూంకుంట రెడ్డి కాలనీ రోడ్డు కబ్జా..!

■ మున్సిపల్ కార్యాలయం ఎదుట బాధితుల ధర్నా






**శామీర్‌పేట, ఆగస్టు 18 (నవభూమి ప్రతినిధి) :** తూంకుంట మున్సిపాలిటీ పరిధిలోని సర్వేనెంబర్ 286, 322, లో గల రెడ్డి కాలనిలో 133 ప్లాట్లు ఉన్నాయి. ప్రస్తుతం ఈ కాలనీలో 30 కుటుంబాలు నివసిస్తున్నాయి. ప్రతినిత్యం ఈ కాలనీకి వెళ్లే ప్రజలు, వాహనదారులు, పాఠశాల బస్సులు ప్రయాణం సాగిస్తున్నారు. ఈ కాలనీకి వెళ్లే ప్రధాన రోడ్డును కొంతమంది కబ్జాదారులు ఆక్రమించి కాలనీ ప్రజలను వాహనదారులను వెళ్లకుండా అడ్డుకొని రోడ్డును సైతం ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారు. సోమవారం కాలనీవాసులు మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట ధర్నా చేసి టౌన్ ప్లానింగ్ అధికారికి వినతి పత్రం అందజేశారు. కాలనీ రోడ్డును ఆక్రమించి నిర్మాణాలు చేపడుతూ రోడ్డు మధ్యలో బోరుబావిని నిర్మించి, మొక్కలను నాటి రోడ్డును కబ్జా చేశారని, గత 6 నెలల క్రితం నుండి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ అధికారులకు పలుమార్లు విన్నవించుకున్నా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తూముకుంట మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారి కబ్జాదారులకు వంత పాడుతూ కాలనీ సమస్యను పట్టించుకోవడంలేదని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో కలెక్టర్ కు, మున్సిపల్ కమిషనర్లకు, మండల తహసిల్దార్ కు పలుమార్లు తమ సమస్యను విన్నవించుకున్నా పట్టించుకున్న పాపాన పోలేదని, రాజకీయ నాయకుల అండదండలతోనే ఈ కబ్జాదారులు రెచ్చిపోతున్నారని అన్నారు. ఇకనైనా అధికారులు స్పందించి కాలనీవాసులు ఎదుర్కొంటున్న రోడ్డు సమస్యను పరిష్కరించాలని కోరారు.

# డాక్టర్ మణి మణి ఆనంద్ కుమార్‌కు పద్మ చక్ర ఆవార్డు 2025 అవార్డుతో ఘనంగా సన్మానం



**ఖైరతాబాద్ ఆగస్టు 18 (నవభూమి ప్రతినిధి)** శ్రీ లక్ష్మీనారాయణ స్వచ్ఛంద సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మణి మణి ఆనంద్ కూమార్‌కు పద్మ చక్ర ఆవార్డు 2025 అవార్డు తో ఘనంగా సన్మానం సత్కారం సిని నటుడు బాబు మోహన్ ప్రముఖల చేతుల మీద గా ప్రదానం చేశారు రవీంద్ర భారతి హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రం తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో జిసిఎస్ వల్లూరి ఫౌడేషన్ 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమాంలో వివిధ రంగాల్లో విశిష్ట సేవలదిస్తున వారికి సిని టివి సామాజిక సేవా కార్యకర్తలకు కవులకు కళాకారులకు ప్రముఖల కు అవార్డ్స్ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మహబుబ్ నగర్ పట్టణం సుభాష్ నగర్ చెందిన రక్త దాత అన్న దాత సామాజిక సేవా కార్యకర్త విజన్ నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్ అవార్డు గ్రహీత



2025 శ్రీ లక్ష్మీనారాయణ స్వచ్ఛంద సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మణి మణి ఆనంద్ కూమార్ కు వివిధ సామాజిక సేవా రంగంలో గత ఇరవై సంవత్సరాలుగా నిస్వార్థతంగా విశిష్ట సేవా కార్యక్రమాల ను చెస్తుతునదుకు గాను ఈ సంస్థ వారు నన్ను గుర్తించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తరుపున పద్మ చక్ర ఆవార్డు 2025 తో పాటు ఘనంగా సన్మానం సత్కారం సిని నటుడు బాబు మోహన్ ప్రముఖల చేతుల మీద గా తీసుకోవడం చాలా సంతోషకరమైన విషయం ఈ సందర్బంగా అవార్డ్ గ్రహీత అయిన మణి ఆనద్ కూమార్ మాట్లాడుతూ వల్లూరి ఫౌడేషన్ సంస్థ వారు నెను చెస్తుతున నిస్వార్థ సేవలను గుర్తించి ఈ అవార్డ్ ఇవ్వడం వల్ల నామీద ఇంకా మరింత బాధ్యత పెరిగిందని భావిస్తున్న భవిష్యత్లో కూడా నిరుపేద లకు నిరాశుయులకు అనాథలకు ఆకలితో ఉన్న వారికి మరింత సేవా కార్యక్రమాల ను కొనసాగిస్తానని ఈ సందర్భంగా తెలియ చెస్తుతున ఈ కార్యక్రమంలో సిని నటుడు బాబు మోహన్ దైవాఘన శర్మ సంస్థ ఫతినిధులు శ్రీనివాస రాజు మేటుగుడ కార్పొరేటర్ సునీత వాక్యత కృష్ణ వేణి ప్రముఖులు పాల్గొన్నారు

# కులాంతర వివాహాలను ప్రభుత్వం ప్రోత్సహించాలి

■ ఐఎన్ పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి: గూడెం అయిలయ్య గౌడ్

**కుత్బుల్లాపూర్ - ఆగస్టు 18:(నవభూమి ప్రతినిధి)** కులాంతర మతాంతర విహహలకు ప్రభుత్వం ప్రోత్సహించాలి ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాష్ట్రీయ దళిత సేన ఓ బి సి జాతీయ అధ్యక్షులు గూడఐలయ్య గౌడ డిమాండ చేశారు.గాజులరామారం చిత్తారమ్మ దేవాలయంలో ఘనంగా కులాంతర వివాహం వేడుకలు జరిగాయి. గాగిల్లాపూర్ లో నివసించే మొగులప్ప ఎస్సీ మాల 22 అనూష ముదిరాజుఇరువురు ప్రేమించుకున్నారు వివాహంచేసు కోవాలని నిర్ణయించుకొని ఇందు బీసీ మహాసభ అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర్ ఎమ్మార్పీఎస్ తిరుపతి నరహరి లను సంప్రదించారు వెంటనే వారు స్పందించి ఇరువురితో మాట్లాడి పేద కుటుంబానికి అండగా ఉండి పెళ్లి జరిపించారు ఈ విషయం ఏసీపీ మేడ్చల్ పోలీస్ సిహెచ్ శంకర్ రెడ్డి గారికి సూరారం పోలీస్ స్టేషన్ఎస్ హెచ్ ఓ సుధీర్ కృష్ణ కి విషయం తెలిసి పుస్తె మట్టెలు పెళ్లి బట్టలు అందించారు .వివాహానికి దళిత సంఘాలు ప్రజా సంఘాలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు భారత అఖిలభారత రాష్ట్రీయ దళిత సేన ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడఐలయ్య గౌడ్ దళిత



సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు డాక్టర్ భూదాల అమర్ బాబు అఖిల భారత రాష్ట్రీయ దళిత సేన జాతీయ అధ్యక్షులు డాక్టర్అవి జై జేమ్స్ హిందూ బిసి మహాసభ అధ్యక్షులు మాట్లాడుతూకులాంతర మతాంతర వివాహాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించాలని కులాంతర వివాహాలు చేసుకున్న వారికి ప్రభుత్వం ఆర్థిక సాయం రక్షణ కల్పించాలని అన్నారు సూరారం ఎస్ హెచ్ ఓ సుధీర్ కృష్ణ పోలీసు బృందంతో వచ్చి ఆశీర్వదించారు ప్రజా కళాకారులు ఉద్యమ నేతలు శంకర్ రాహుల్ నరహరి తిరుపతి మహిళలు పాల్గొని కొత్త జంటను ఆశీర్వదించారు

# ట్యాంక్ బండ్ వద్ద సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




హైదరాబాద్ ఆగస్టు 18:(నవభూమి ప్రతినిధి)- ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మంత్రులు పొన్నం ప్రభాకర్ , జూపల్లి కృష్ణారావుమాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, బీసీ సంక్షేమ సంఘం నేతలతో పాటు తదితరులు పాల్గొన్నారు

# కొత్త విద్యా ప్రయాణానికి శ్రీకారం చుట్టడం గర్వకారణం






మేడ్చల్- ఆగస్టు 18:(నవభూమి ప్రతినిధి) నియోజకవర్గం, గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో గల మైసమ్మగూడలోని మల్లా రెడ్డి ఇంజనీరింగ్ కాలేజీ ఫర్ ఉమెన్స్ ఓరియెంటేషన్ కార్యక్రమంలో పాల్గొన్న చైర్మన్ డా చామకూర భద్రా రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినిలతో కలిసి కొత్త విద్యా ప్రయాణానికి శ్రీకారం చుట్టడం గర్వకారణంగా నిలిచింది అన్నారు. రేపటి సమాజాన్ని తీర్చిదిద్దే ఈ తరానికి మార్గదర్శకత్వం ఇవ్వడం ఆయన గౌరవంగా భావించారు.

# మొగరాలగుప్ప గ్రామంలో ఘనంగా బోనాల జాతర

ములకలపల్లి ఆగస్టు 18 నవభూమి: మండలం లో మొగరాల గుప్ప గ్రామంలో బొడ్రాయి, ముత్యాలమ్మ దేవతల బోనాల జాతరను ఘనంగా నిర్వహించారు. బోనాల కార్యక్రమం గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో మహిళలు, యువకులు గ్రామ ప్రజలు అందరూ కలిసి ఎంతో ఘనంగా బోనాల జాతరను ఏర్పాటు చేశారు. గ్రామంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో, పాడి పంటలు పండాలని, సంవత్సర కాలమంతా వర్షాలు సమృద్ధిగా కురవాలని, గ్రామదేవతలకు నీళ్లు పోసి మొక్కులు చెల్లించారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా బోనాల జాతరకు గ్రామ ప్రజలు అందరూ ఎంతో ఆసక్తిగా పాల్గొని బోనాల పండుగను జరుపుకోవడంతో గ్రామం మొత్తం పండగ వాతావరణం తలపించింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కిసారి గోపయ్య కొండ్రం పోతురాజు కీసరి వెంకటేశ్వర్లు, రాములు, గద్దం బాబు తానం వెంకటేష్ మరియు యూత్ కమిటీ సభ్యులు, మహిళలు కీసరి వెంకటలక్ష్మి, గద్దం వెంకటమ్మ, కిసారి వెంకటమ్మ కిసారి కృష్ణకుమారి, కీసరి చిట్టెమ్మ, నాగమణి, కొడిమే వెంకట్టమ్మ, గద్దం సీతమ్మ, కొండ్రు రాజమ్మ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# కోటి మందికి ఏఐ ఆధారిత పౌర సేవలు

- 2027 నాటికి అందించాలన్నదే మా ప్రభుత్వ సంకల్పం
- 20 శాఖలకు చెందిన 250 మంది అధికారులకు ప్రత్యేక శిక్షణ
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు




హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 18 : 2027 నాటికి ఏఐ ఆధారిత పౌర సేవలను కోటి మంది ప్రజలకు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. 'ఏఐ - లెడ్ డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ - ఛాంపియన్స్ కాటలిస్ట్ ప్రోగ్రామ్' పేరిట ఎమర్జింగ్ టెక్నాలజీస్ వింగ్(ఐటీ శాఖ) ఆధ్వర్యంలో ప్రభుత్వాధికారులకు జూబ్లీహిల్స్ లోని డా.ఎంసీఆర్ హెచ్ఆర్డీ ఇన్స్టిట్యూట్ లో మూడ్రోజుల పాటు నిర్వహించనున్న శిక్షణా కార్యక్రమాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తమది సమస్య వచ్చిన తర్వాత స్పందించే ప్రభుత్వం కాదన్నారు. ముందుగానే ఊహించి పరిష్కరించే చురుకైన, పారదర్శకమైన, ముందుచూపున్న ప్రభుత్వమన్నారు. ఏఐ సహకారంతో ప్రజలు అడగకుండానే వారి ముంగిటకు పౌర సేవలను చేర్చే సరికొత్త తెలంగాణను నిర్మించాలన్నదే తమ సంకల్పమన్నారు. ఈ కొత్త తెలంగాణ 5 బిలియన్ డాలర్ల ఏఐ ఆర్థిక వ్యవస్థకు కేంద్రంగా మారుతుందని, వేలాది ఉద్యోగాలను సృష్టిస్తుందని వివరించారు. 'ఏఐ క్యాపిటల్ ఆఫ్ ది గ్లోబ్ గా తెలంగాణ'ను తీర్చిదిద్దేందుకు అంతర్జాతీయ ప్రమాణాలతో ఏఐ సిటీ, ఏఐ యూనివర్సిటీ, తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్ ను అందుబాటులోకి తేబోతున్నామని చెప్పారు. దేశంలోనే తొలిసారిగా ఏఐ ఆధారిత తెలంగాణ డేటా ఎక్స్ ఛేంజ్ ను ప్రారంభించి ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా నిలిచామన్నారు. ఇదే స్ఫూర్తితో 20 ప్రభుత్వ శాఖలకు చెందిన 300 రకాల పౌర సేవలను ఏఐ ఆధారిత ప్లాట్ ఫాంపై అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందుకోసం ఆయా శాఖల నుంచి 250 మంది అధికారులను ఎంపిక చేసి... ఏఐ వినియోగంపై ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. వీరికి మూడు నెలల పాటు ఏఐ నిపుణులు మెంటార్లుగా వ్యవహరించి మార్గదర్శకత్వం చేస్తారని వివరించారు. కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు, స్పెషల్ సీఎస్ సంజయ్ కుమార్, డిప్యూటీ సెక్రెటరీ భవేష్ మిశ్రా పాల్గొన్నారు.

# స్టాంప్స్ రిజిస్ట్రేషన్ల శాఖలో విప్లవాత్మకమైన సంస్కరణలు

- కార్పొరేట్ స్థాయిలో ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు
- ఇప్పటివరకు 3 లక్షల స్లాట్ బుకింగ్‌లు
- పయోగాత్మకంగా ఆర్మూర్, కూసుమంచి ఎస్ఆర్‌వో కార్యాలయాల్లో ఈ- ఆధార్ సంతకం
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 18: రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించడానికి స్టాంప్స్ రిజిస్ట్రేషన్ల శాఖలో విప్లవాత్మకమైన సంస్కరణలు చేపట్టామని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ సంస్కరణల వల్ల ప్రజలకు ఇప్పటికే పలు మెరుగైన సేవలు అందుతున్నాయని, భవిష్యత్తులో అత్యుత్తమ సేవలు అందించడానికి వీలుగా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి ఆలోచనలకు అనుగుణంగా ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా పరిపాలనకు ఇబ్బంది లేకుండా అవసరమైన చోట సబ్%-%రిజిస్ట్రార్ కార్యాలయాల పునర్వ్యవస్థీకరించి ఇంటిగ్రేటెడ్ కార్యాలయాలను నిర్మించబోతున్నామని వెల్లడించారు. ఈ కార్యాలయాల వల్ల పనితీరు మెరుగుపడడమే కాకుండా పర్యవేక్షణ సులభమవుతుందని అవినీతిని కూడా తగ్గించవచ్చని, కార్యాలయాల మధ్య పనిభారం సమానంగా ఉండడంతో పాటు దస్త్రాల ప్రాసెసింగ్ వేగవంతం అవుతుందన్నారు.

మొదటి దశలో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి నాలుగు జిల్లాల్లోని 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 11 సమీకృత భవనాల పరిధిలోకి తీసుకురాబోతున్నామని తెలిపారు. రంగారెడ్డి ఆర్వో ఆఫీస్, గండిపేట, షేర్‌లింగంపల్లి, రాజేంద్రనగర్ నాలుగు ఆఫీసులను గచ్చిబౌలిలోని తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్‌మెంట్ (తాలిమ్) కార్యాలయంలో ఇంటిగ్రేటెడ్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంగా నిర్మిస్తున్నామన్నారు. ఈ ఇంటిగ్రేటెడ్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం ఒక రోల్ మోడల్ గా ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ భవనానికి ఈనెల 20వ తేదీన శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. శంకుస్థాపనకు సంబంధించిన ఏర్పాట్లపై సోమవారం నాడు అధికారులతో మంత్రి గారు సమీక్షించారు. అబ్దుల్లాపూర్, పెద్ద అంబర్ పేట్, హయత్‌నగర్, వనస్థలిపురం నకు సంబంధించి కోహెడ్ లో, మహేశ్వరం, ఇబ్రహీంపట్నం, శంషాబాద్‌కు సంబంధించి మహేశ్వరం మండలంలోని మంకాల్ లో, ఆర్వో మేడ్చల్, కుత్బుల్లాపూర్, కీసర, శామీర్‌పేట్ కు సంబంధించి కండ్లకోయలో ఉప్పల్, నారపల్లి, కాప్రా, ఘట్‌కేసర్, మల్కాజ్‌గిరికి సంబంధించి బోడుప్పల్ లో బంజారాహిల్స్, ఎస్.ఆర్. నగర్, గోల్కొండకు సంబంధించి బంజారాహిల్స్‌లో, ఆజంపూరా, చార్మినార్, దూద్‌బౌలి సంబంధించి మలక్‌పేటలో ఇంటిగ్రేటెడ్ కార్యాలయాలను నిర్మిస్తున్నామని మరో పదమూడు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల కోసం నాలుగు చోట్ల ఇంటిగ్రేటెడ్ భవనాల కోసం స్థలాలను గుర్తించాలని ఆయా జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు.

ప్రజల సమయాన్ని ఆదా చేసే విధంగా పారదర్శకంగా, అవినీతి రహితంగా సేవలు అందించేలా రాష్ట్రంలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో తీసుకువచ్చిన స్లాట్ బుకింగ్ విధానం విజయవంతంగా అమలవుతుందన్నారు. రాష్ట్రంలోని 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏప్రిల్ 10వ తేదీ నుంచి దశల వారీగా జూన్ 2వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా స్లాట్ బుకింగ్ విధానాన్ని అమలు చేస్తున్నామని ఇప్పటి వరకు దాదాపు మూడు లక్షల స్లాట్ బుకింగ్‌లు నమోదయ్యాయని తెలిపారు.

స్టాంప్స్ %డ% రిజిస్ట్రేషన్ శాఖను తమ ప్రభుత్వం ఒక ఆదాయ వనరుగా చూడడం లేదని, ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. స్లాట్ బుకింగ్ ద్వారా ప్రజల సమయాన్ని ఎంతో ఆదాచేశామని , మరింత వేగవంతంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరిగేలా ఈ- ఆధార్ విధానాన్ని తీసుకురాబోతున్నామని ఇప్పటికే ఈ విధానాన్ని నిజామాబాద్ జిల్లా ఆర్మూర్, ఖమ్మం జిల్లా కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలవుతుందని త్వరలో అన్ని కార్యాలయాల్లో అమలు చేస్తామని వివరించారు.

# పీజీ కళాశాలలో టెక్ స్కై జాబ్ మేళ

ఖమ్మం, నవభూమి, ఆగస్ట్ 18 : నగరంలోని యూనివర్సిటీ పీజీ కళాశాలలో విద్యార్థులకు ఐటీ హబ్ కు చెందిన ప్రముఖ సాఫ్ట్ వేర్ కంపెనీ టెక్ స్కై ఆధ్వర్యంలో సోమవారం జాబ్ మేళా నిర్వహించారు. మేనేజర్ సైదేశ్వర్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చేకూరి రవికుమార్ సమక్షంలో నిర్వహించిన ఈ ఎంపికలకు పీజీ, బీపీఈడీ కళాశాలలకు చెందిన విద్యార్థులు హాజరు కాగా విడతల వారీగా ఇంటర్వ్యూలు నిర్వహించి నైపుణ్యం, అర్హతలు కలిగిన పలువురిని రిక్రూటర్లుగా ఎంపిక చేశారు. వీరికి స్థానిక ఐటీ హబ్ లో చివరి దశ ఎంపికలు ఉంటాయన్ని సెలక్ట్ అయిన వారికి తమ కంపెనీలో ఉపాధి అవకాశం కల్పించనున్నట్లు మేనేజర్ సైదేశ్వర్ తెలిపారు. యూకే, యూఎస్ఏ లోని సాఫ్ట్ వేర్ కంపెనీలకు అనుసంధానం గా వీరి విధులు ఉంటాయని పేర్కొన్నారు. విద్యార్థుల నైపుణ్యాన్ని గుర్తించి ఉపాధి కల్పించేందుకు తమ కళాశాలలో ప్లేస్ మెంట్ నిర్వహించిన టెక్ స్కై యాజమాన్యానికి ప్రిన్సిపల్ రవికుమార్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకొని భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని విద్యార్థులకు ఆయన సూచించారు. సేల్స్ మెన్ సమీర్, హెచ్ ఆర్ లు రవితేజ, దుర్గాప్రసాద్, పృథ్వి, అనుదీప్, సురేష్, హసీనా, వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# భార్యను వేధిస్తున్న హీరో ధర్మ మహేష్

- పలువురు యువతులతో అక్రమ సంబంధాలు
- డబ్బు కోసం ఇల్లాలిపై దాడి, చిత్ర హింసలు
- "గిస్మత్ మండి" రెస్టారెంట్ వ్యాపారంలో విభేదాలు
- గచ్చిబౌలి మహిళా పోలీస్ స్టేషనులో కేసు నమోదు



**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, ఆగస్టు 18:** పలువురు యువతులతో అక్రమ సంబంధాలు పెట్టుకొని కట్టుకున్న భార్యపై దాడి చేసి చిత్రహింసలు పెడుతున్న నటుడు ధర్మ మహేష్‌పై గచ్చిబౌలి మహిళా పోలీస్ స్టేషనులో కేసు నమోదు అయింది. అదనపు కట్నం కోసం తనను మానసికంగా, శారీరకంగా వేధిస్తున్నారని భర్తతో పాటు మామ, అత్త, ఆడపడుచులపై ఫిర్యాదు చేసింది. సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ చిరుమామిళ్ల గౌతమి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, కృష్ణా జిల్లాలోని హనుమాన్ జంక్షన్‌కు చెందిన నటుడు కాకాని ధర్మ సత్య సాయి శ్రీనివాస మహేష్‌లకు 2013లో పరిచయం ఏర్పడింది. 2017లో గౌతమి, ధర్మ మహేష్ అతని మిత్రుడు గౌతమ్‌తో కలిసి గుంటూరులో "గిస్మత్ మండి" పేరుతో రెస్టారెంట్ ఏర్పాటు చేశారు. హైదరాబాదులో రెస్టారెంట్ వ్యాపారం విస్తరించడానికి గౌతమి తండ్రి నందిగామలోని తమ భూమిని విక్రయించి రూ.1 కోటి ఇచ్చాడు. పలుమార్లు లక్షలాది రూపాయలు ఆర్థిక సహాయం చేశాడు. వీరి పరిచయం ప్రేమగా మారడంతో 2019, మార్చి 20న ప్రేమ వివాహం చేసుకున్నారు. వీరికి 2023లో కొడుకు పుట్టాడు. తన ఆలోచన, తండ్రి ఆర్థిక సహకారంతో స్థాపించిన గిస్మత్ మండి రెస్టారెంట్‌ను కూడా మహేష్ తన పేరును మార్చుకున్నాడు. మాదాపూర్‌లోని ఫార్ఛ్యూన్ టవర్స్‌లో నివసిస్తున్న ధర్మ మహేష్ సింధూరం, డ్రింకర్ సాయి సినిమాలలో హీరోగా నటించాడు. తన రేంజ్ పెరిగిందని, తనకు భారీ మొత్తంలో అదనపు కట్నం ఇవ్వాలని శారీరకంగా, మానసికంగా ఆమెపై వేధింపులు ఎక్కువయ్యాయి. తనకు తెలియకుండా మరో ఫ్లాట్ అద్దెకు తీసుకుని గౌతమ్ భార్య సింధు, ఇతర మహిళలతో అక్రమ సంబంధాలు పెట్టుకుని తనను దూరంగా పెట్టి చిత్రహింసలకు గురి చేస్తున్నాడని, ఆ ఇంటిని వ్యభిచార గృహంలా మార్చాడని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో బాధితురాలు గౌతమి పేర్కొంది. గతంలో సైబరాబాద్ షీ టీమ్స్ పోలీసులను ఆశ్రయించగా అతనికి కౌన్సిలింగ్ ఇచ్చి పంపించారు. వేధింపులు ఎక్కువ కావడంతో భరించలేక భర్త కాకాని ధర్మ సత్య సాయి శ్రీనివాస మహేష్, మామ కాకాని వెంకటేశ్వరరావు, అత్త కాకాని అరుణ, ఆడపడుచు కాకాని భాగ్యలక్ష్మిలపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. నటుడు కాకాని ధర్మసత్య సాయి శ్రీనివాస మహేష్ (31), అత్త, మామ, ఆడపడుచుపై భారత న్యాయ సంహిత (బిఎన్ఎస్) చట్టంలోని సెక్షన్ 85, 115(2), 316(2), 351(2), 352, 4 డిపిఎ ప్రకారం కేసు నమోదు చేశారు. గచ్చిబౌలి మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎం.లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐ కస్తూరి మాలతి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## నూతనంగా అడ్మిషన్లు తీసుకున్న విద్యార్థినీ విద్యార్థులకు దిశా నిర్దేశం చేసిన ఎమ్మెల్యే మల్లారెడ్డి





**మేడ్చల్- ఆగష్టు 18:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం కండ్లకోయ పరిధి లోని సిఎంఆర్ ఇంజనీరింగ్ కాలేజ్ అడిటోరియంలో జరిగిన సిఎం ఆర్ లేజ్ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ఒరియన్టేషన్ డే 2025 కార్యక్రమంలో పాల్గొని నూతనంగా అడ్మిషన్తీసుకున్నవిద్యార్థినివిద్యార్థులకు మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి నిర్దేశం చేయడం జరిగింది.

## ఆదర్శనగర్ - మెట్టికానిగూడ మధ్యం రాకపోకలు బంద్



**కుత్బుల్లాపూర్ - ఆగష్టు 18:(నవ భూమి ప్రతినిధి)** గాజులరామారం 125 డివిజన్ మెట్టుగానీ గూడ ఆదర్శనగర్కు మహాలక్ష్మి నగర్ కు వెళ్లే దారి జనాలు రావాటనికి పోవడానికి రాకపోకలు ఆగిపోయినాయి దయచేసి అధికారులు కానీ ప్రజా ప్రతినిధులు గాని ఆలోచన చేసి మరమ్మతు చేయించి సమస్యలు పరిష్కారించాలనీ కోరారు

## రామంతాపూర్ ప్రమాదానికి కారణం ఇంటర్నెట్ కేబుల్లా..? విద్యుత్ శాఖ నిర్లక్ష్యమా..?

**హైదరాబాద్ ఆగష్టు 18:(నవభూమి ప్రతినిధి)-** రామంతాపూర్ గోకులే నగర్లో శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో జరిగిన విషాదంపై విద్యుత్ శాఖ సీఎండీ ముషారఫ్ ఫరూఖీ ఆరా తీశారు. సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. 11 కేవీ విద్యుత్ తీగకి ఇంటర్నెట్ కేబుల్ కండక్టర్ వైర్ కాంటాక్ట్‌లో ఉందని తెలిపారు. దీంతో ఇంటర్నెట్ కేబుల్లో కూడా కరెంట్ పాస్ అవుతోందని పేర్కొన్నారు. ఆ ఇంటర్నెట్ కేబుల్ శోభాయాత్రలోని రథానికి తాకి.. రథం మొత్తం కరెంట్ సరఫరా అయ్యిందని చెప్పారు. ఈ ఘటనను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి.. మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. తక్షణ చర్యగా ఇక్కడ ఉన్న ఇంటర్నెట్ కేబుల్ వైర్లు అన్నీ తొలగించి.. కిందకు ఉన్న విద్యుత్ తీగలను సరిచేస్తామని చెప్పుకొచ్చారు. రానున్న వినాయక, దుర్గామాత నవ రాత్రుల సందర్భంగా.. నగర వ్యాప్తంగా అన్ని చోట్ల తీగలను సరిచేస్తామని ఆయన వెల్లడించారు. కాగా, విద్యుత్ శాఖ నిర్లక్ష్యమే కారణమంటూ.. కాలనీ వాసులు రోడ్డెక్కారు. దీంతో రామంతాపూర్‌లో ఉద్రిక్తత పరిస్థితి ఏర్పడింది. గోకులే నగర్ విద్యుత్ షాక్ ఘటనపై స్థానికులు భగ్గుమన్నారు. రామంతాపూర్ రోడ్డుపై బైఠాయించిన కాలనీ వాసులు నిరసన చేపట్టారు.

విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లే ఘటన చోటుచేసుకుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. మృతుల కుటుంబాలకు యాభై లక్షల పరిహారంతో పాటు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. నిర్లక్ష్యం వహించిన విద్యుత్ శాఖ అధికారులపై తక్షణం చర్యలు తీసుకోవాలి అంటూ నినాదాలు చేస్తున్నారు. కాలనీ వాసులు ఆందోళనతో రామంతపూర్ - ఉప్పల్ రోడ్డులో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. అయితే ఘటనలో గాయాపడిన నలుగరిలో ఒక వ్యక్తి మృతి చెందారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ.. గణేష్ అని వ్యక్తి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. దీందో విద్యుత్ షాక్ ఘటనలో మృతుల సంఖ్య ఆరుకు చేరింది

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పెండింగ్ లేకుండా ప్రత్యేక దృష్టి సారించాలి

- ప్రజలు సమర్పించిన ఆర్జీలపై సత్వరమే స్పందించాలి
- జిల్లా కలెక్టర్ యం. మను చౌదరి



**మేడ్చల్ - (నవభూమి బ్యూరో)** ప్రజాల సమస్యలతో సమర్పించిన అర్జీలపై అధికారులు సత్వరమే స్పందించి, వాటిని పరిష్కరించుటకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ మిక్కినినేని మను చౌదరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డి. విజయేందర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి జె. ఎల్ .బి. హరిప్రియలతో కలసి కలెక్టర్ ప్రజల వద్ద నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందజేసిన ఆర్జీలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి,తక్షణమేపరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.



ప్రజల వద్ద నుండి దరఖాస్తులను స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకుని , దరఖాస్తుల పై ఎండార్స్మెంట్ చేసి సంబంధిత శాఖల అధికారులకు సమర్పించారు. ప్రజలకు ప్రజావాణి నిర్వహణపై నమ్మకం కల్పించే బాధ్యత అధికారులపై ఉందని ఆయన తెలిపారు. స్వీకరించిన ఆర్జీలకూ అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. పెండింగ్ లో ఉన్న ఆర్జీలపై జాప్యం లేకుండా ప్రత్యేక దృష్టి సారించి, త్వరగా పరిష్కరించాలని ఆయన స్పష్టం చేశారు.అదేవిధంగా జిల్లాలో నిర్వహిస్తున్న గ్రీవెన్స్ లో వచ్చిన దరఖాస్తుల పై అవసరమైతే క్షేత్రస్థాయిలో పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించి పెండింగ్ లేకుండా చూడాలని ఆయన సూచించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడమే ప్రజావాణి యొక్క ముఖ్య ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు.ఈరోజు ప్రజావాణిలో 65 ఆర్జీలు వచ్చాయని, అందులో ఇందిరమ్మ ఇండ్లు, రెవెన్యూ, వైద్య ఆరోగ్యశాఖ, విద్యా, పౌరసరఫరాల శాఖ, ఇతర శాఖలకు సంబంధించి దరఖాస్తులు వచ్చాయని ఆయన పేర్కొన్నారు.ఈ ప్రజావాణిలో వివిధ శాఖల జిల్లా అధికారులు, అర్జీదారులు, తదితరులు పాల్గొన్నారు

## పోల్ టాక్స్‌ను రద్దు చేయాలి

**చింతకాని నవభూమి, ఆగస్టు 18:** కేబుల్ ఆపరేటర్ లు పోల్ టాక్స్ ను కట్టే విధానం రద్దు చేయాలని కేబుల్ ఆపరేటర్ల సంఘం జిల్లా కార్యదర్శి దమ్మలపాటి వెంకటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు మండల కేంద్రమైన చింతకానిలో కేబుల్ ఆపరేటర్ల ఆధ్వర్యంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా దమ్మలపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా కేవలం చింతకాని కొణిజర్ల మండలాలలో మాత్రమే కేబుల్ ఆపరేటర్ ద్వారా పోల్ టాక్స్ కట్టాలని విద్యుత్ శాఖ అధికారులు ఒత్తిడి చేయడం పేనుభారంగా మారిందన్నారు అంతే కాకుండా ప్రభుత్వ జీవో ప్రకారం మాకు ఎటువంటి పోల్ టాక్స్ కట్టొద్దని జీవో ఉందని అయినా గాని విద్యుత్ శాఖ అధికారులు నిత్యం పోల్ టాక్స్ కట్టాలని తీవ్రమైన ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు గ్రామంలో ప్రభుత్వం టీ ఫైబర్ బ్రాడ్బ్యాండ్ ద్వారా 350 రూపాయలకే సేవలు ఇంటింటికి అందించాలనే ప్రభుత్వ లక్ష్యం ముందు పోవాలంటే కేబుల్ ఆపరేటర్ల పై పెనుబారం తగ్గించాలన్నారు ప్రస్తుతం విద్యుత్ శాఖ అధికారులు 100% పోల్ టాక్స్ కట్టాలని లేని పక్షంలో కనెక్షన్ తొలగించడం జరుగుతుందని వారు చెప్పటం ఏంటని వారన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం చోరువచూపి కేబుల్ ఆపరేటర్లపై ఉన్న పోల్ టాక్స్ ను రద్దు చేయాలని వారు కోరారు

# బలహీన వర్గాల ఆత్మగౌరవం కోసం పోరాడిన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్







**అల్వాల్, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 18:** స్వర్గీయ సర్దార్ పాపన్న గౌడ్ జయంతి వేడుకలు అల్వాల్ లో ఘనంగా నిర్వహించుకున్నారు బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవం సామాజిక రాజకీయ సమ్మనత్వం కోసం పోరాడిన యోధుడు స్వర్గీయ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ జయంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు వేమూరి సాయిరాం గౌడ్ తో కలిసి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు . ఆయన సేవలను స్మరించుకున్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నిమ్మ అశోక్ రెడ్డి కృష్ణ గౌడ్ లక్ష్మీకాంతరెడ్డి సూర్య కిరణ్ రాజసింహారెడ్డి నాగేశ్వరరావు గౌడ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు బిజెపి ఆధ్వర్యంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో అల్వాల్ లోని ఆయన విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు బిజెపి సీనియర్ నాయకుడు మల్లికార్జున గౌడ్ కార్తీక్ గౌడ్ శ్రీనివాస్ లక్ష్మణ్ మహేందర్ రెడ్డి అనిల్ యాదవ్ రవి కిరణ్ ముయ్యి సుజాత కరుణశ్రీ అజయ్ రెడ్డితదితరులు పాల్గొన్నారు

# హైదరాబాద్‌లో దారుణం, విద్యార్థినిపై లైంగిక వేధింపులు

**హైదరాబాద్, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 18:** చందానగర్‌లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న విద్యార్థినిపై అదే ఆస్పత్రిలోని వార్డ్ బాయ్ అసభ్యంగా ప్రవర్తించాడు. చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పీఆర్కే హాస్పిటల్‌లో ఈ దారుణ ఘటన చోటు చేసుకుంది. బాధితురాలు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో చదువుతున్న ఒడిశాకు చెందిన విద్యార్థినిగా తెలుస్తోంది. హెచ్‌సీయూ విద్యార్థిని అనారోగ్య కారణాలతో చందానగర్‌లోని పీఆర్కే ఆస్పత్రిలో చేరారు. బాధిత విద్యార్థిని ప్రైవేట్ పార్ట్‌లను తాకుతూ ఆస్పత్రి వార్డ్ బాయ్ అసభ్యంగా ప్రవర్తించాడు. చందానగర్ పోలీస్ స్టేషన్‌లో హెచ్‌సీయూ విద్యార్థిని ఫిర్యాదు చేశారు. అయితే, ఈ విషయాన్ని హాస్పిటల్ నిర్వాహకులు, పోలీస్ సిబ్బంది గోప్యంగా ఉంచుతున్నారు. వార్డ్ బాయ్‌ని కఠినంగా శిక్షించాలని హెచ్‌సీయూ విద్యార్థిని డిమాండ్ చేశారు. బాధితురాలికి అండగా ఉండాల్సిన పోలీసులు చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు.

# స్టీల్ బ్రిడ్జ్ నిర్మాణాన్ని యాదిమరిచిన ఎమ్మెల్యే

■ ఎమ్మెల్యే వివేకానందకు సవాల్







**కుత్బుల్లాపూర్– ఆగస్టు 18:(నవభూమి ప్రతినిధి)** సుచిత్ర మార్గంలోని నర్సాపూర్ రోడ్ వద్ద ప్రస్తుతం ఉన్న 13 ఫీట్ల రోడ్డు ను 80 ఫీట్లుగా చేస్తామని హామీ ఇచ్చి, 56 కోట్లు శాంక్షన్ చేసినప్పటికీ పనులు ఆగిపోయి వదిలేయబడ్డాయి. దీంతో ప్రతిరోజూవేలాదిమందివాహనదారులు తీవ్రమైన ట్రాఫిక్ సమస్యలు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా పాఠశాలకు వెళ్తున్న చిన్నారులు, ఉద్యోగస్తులు సమయానికి గమ్యస్థానాలకు చేరుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యపై ఇప్పటికే పలుమార్లు జీహెచ్ఎంసీ కమిషనర్, ఎస్ఆర్ డిపి అధికారులు, సంబంధిత విభాగాలకు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ప్రజల సమస్యల పట్ల స్థానిక ఎమ్మెల్యే పూర్తిగా నిర్లక్ష్య వైఖరిప్రదర్శిస్తున్నారు. ఇంత పెద్ద సమస్య ఉన్నా స్టీల్ బ్రిడ్జ్ పనులను ముందుకు తీసుకెళ్లే దిశగా ఆయన ఎలాంటి ప్రాతినిధ్యం ఇవ్వకపోవడం ప్రజల్లో తీవ్ర ఆగ్రహం రేపుతోంది. ప్రజల తరఫున మేము ఎమ్మెల్యేకు సవాల్ విసురుతున్నాం ప్రజల కోసం స్టీల్ బ్రిడ్జ్ నిర్మాణంపై వెంటనే ప్రాతినిధ్యం వహించి, పనులు వేగవంతం చేయాలి. లేనిపక్షంలో ఆయనకు ఎమ్మెల్యే పదవిలో కొనసాగే నైతిక హక్కు లేదని మేము స్పష్టం చేస్తున్నాం. ప్రజల ప్రాణాలకు ముడిపడి ఉన్న ఈ సమస్యను తక్షణమే పరిష్కరించకపోతే, రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ప్రజా ఆందోళన తప్పదని అధికారులు మరియు ప్రజా ప్రతినిధులకు గట్టి హెచ్చరిక ఇస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఆకుల సతీష్ %ు% టీం ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించగా, బీజేపీ మాజీ సూరారం డివిజన్ అధ్యక్షులు కంది శ్రీరాములు, బీజేపీ జీడిమెట్ల డివిజన్ అధ్యక్షులు పులి బలరాం, జగద్గిరిగుట్ట బీజేపీ డివిజన్ అధ్యక్షులు పున్నా రెడ్డి, మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి నల్ల జై శంకర్ గౌడ్, చందు, వసుంధర, మురళి గౌడ్, రమేష్ యాదవ్, శివకుమార్, కీర్తి శ్రీనివాస్ మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# నిజాంపేట్ రాజీవ్ గృహ కల్ప బస్తీ దవాఖానాలో ఖాళీగా పోస్టులను భర్తీ చేయాలి

■ నిజాంపేట్ రాజీవ్ గృహ కల్ప బస్తీ దవాఖానాలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలి





**కుత్బుల్లాపూర్ - ఆగస్టు 18:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న రాజీవ్ గృహకల్ప బస్తీ దవాఖాన లో ఖాళీగా ఉన్న డాక్టర్, స్టాప్ నర్స్ పోస్టును భర్తీ చేయాలని సిపిఎం పార్టీ బాచుపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో జిల్లా ప్రజాదర్బార్ లో అదనపు కలెక్టర్ విజేందర్ రెడ్డి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ .రాజీవ్ గృహకల్పలో 14000 పైగా జనాభా ఉన్నారు, బస్తీ దవాఖాన 2023లో నిర్మించారు, పేద బడుగు బలహీన ప్రజలకు వైద్యం అందుబాటులో ఉండాలని ఉద్దేశంతో బస్తీ దవాఖానలు నిర్మించారు, 2023 నుండి ఇప్పటివరకు డాక్టర్, స్టాఫ్ నర్స్ లను పర్మినెంట్ గా కేటాయించలేరు, షుగర్ టెస్టులు, బ్లడ్ టెస్ట్ లు, సీజన్ వ్యాధులకు కార్పొరేటు, ప్రవేట్ హాస్పిటల్లో చూపించుకోవాలి అంటే 1000 నుండి లక్షల వరకు ఖర్చు పెట్టవలసి వస్తుంది అన్నారు, కార్పొరేట్, ప్రవేట్ హాస్పిటల్స్ లలో వైద్యం కోసం వెళితే వాళ్ళు వసూలు చేసే ఫీజులకు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు, బస్తీ దవాఖానాలో అయినా చూపించుకుందామంటే డాక్టర్, స్టాఫ్ నర్స్ కూడా లేరని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బస్తీ దవాఖానలో సీజన్ వ్యాధులకు కూడా టాబ్లెట్ లేవు, టాబ్లెట్స్ ఉన్న ఇచ్చేవాళ్ళు బస్తీ దవాఖానాలో లేరు, పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం కోసం నిర్మించిన బస్తీ దవాఖాన లో ఖాళీగా ఉన్న డాక్టర్, స్టాఫ్ నర్స్ పోస్టులను భర్తీ చేసి బస్తీ దవాఖానని మరింత అభివృద్ధి చేయాలని కోరారు, బస్తీ దవాఖాన లో ఉన్న సమస్యల్ని పరిష్కరించాలని సిపిఎం పార్టీగా డిమాండ్ చేస్తున్నాము ప్రభుత్వ హాస్పిటలలో ప్రజలకు మెరుగైన వైద్యం అందాలంటే ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీచేసి ప్రజలకు అందుబాటులో వైద్యం తీసుకొచ్చేటట్టు ప్రభుత్వ అధికారులు కృషి చేయాలని డిమాండ్ చేశారు. బస్తీ దవాఖానాల్లో ప్రభుత్వ హాస్పిటల్లో సమస్యల్ని పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో సమస్యల్ని పరిష్కరించేంతవరకు పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నాగని గళ్ళ బాలపీరు, పి. స్వామి, పి. భాస్కర్, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# రామంతపూర్ ఘటనలో మృతులకు రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా

**హైదరాబాద్:** రామంతపూర్ ఘనటలో మృతిచెందిన బాధితులకు తెలంగాణ ప్రభుత్వం రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. రామంతపూర్ గోకులే నగర్లో శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఊరేగింపు రథానికి విద్యుత్ తీగలు తగిలి ఐదుగురు అక్కడికక్కడే మృతిచెందారు. కృష్ణాష్టమి కారణంగా ఆదివారం రాత్రి ఊరేగింపు చేపట్టారు. రథాన్ని లాగుతున్న వాహనం మరమ్మతుకు గురికావడంతో దాన్ని రోడ్డుపక్కన నిలిపివేశారు. అనంతరం యువకులు రథాన్ని చేతులతో లాగుతూ ముందుకు తీసుకెళ్లారు. ఈ క్రమంలో రథానికి విద్యుత్ తీగలు తగిలాయి. దీంతో రథం లాగుతున్న తొమ్మిది మందిలో ఐదుగురు అక్కడిక్కడే మృతిచెందగా.. నలుగురికి తీవ్రగాయాలు అయ్యాయి. వారిని హుటాహుటిన ఆస్పత్రికి తరలించగా.. చికిత్సపొందుతూ మరొకరు మృతిచెందినట్లు వైద్యులు వెల్లడించారు. ఈ ఘటనతో బాధిత కుటుంబాలు తీవ్ర శోకసంద్రంలో మునిగిపోయాయి. మరోవైపు కృష్ణాష్టమి వేళ ఇలాంటి ఘటన చోటు చేసుకోవడంతో హిందు ప్రజలు తీవ్ర ఆవేదనకు గురయ్యారు.

# యుద్ధ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

## బీజేపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు బానుక మల్లికార్జున్



**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 18:** సర్దార్ సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా, మరాఠ యోధుడు ఛత్రపతి శివాజీ మొఘల్ సామ్రాజ్యవాదులను ఎలా సవాలు చేసి, వారికి కంటి మీద కునుకు లేకుండా చేశాడో, అదే విధంగా మన తెలంగాణ వీరుడు శ్రీ సర్వాయి పాపన్న కూడా మొఘల్స్‌తో పాటు జమిందార్లకు ఎదురొడ్డి, బీదా బలహీన వర్గాలకు అండగా నిలిచాడని బిజెపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ బానుకో మల్లికార్జున్ తెలిపారు. సోమవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి సందర్భంగా బోయినపల్లి గౌడ సంఘం ఆధ్వర్యంలో జరిగిన పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాల్లో భాగంగా బోయినపల్లి లో ని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు సమానత్వ సమాజం స్థాపన కోసం ఆయన చేసిన పోరాటం ఎనలేనిది. అలాంటి మహనీయుని జయంతి సందర్భంగా మనం ఘన నివాళులు అర్పిస్తూ, ఆయన ఆశయాలను ఆచరణలోకి తీసుకురావడానికి అందరం కృషి చేయాలి" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాణాల శ్రీనివాస్ రెడ్డి మరియు గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దివంగత నటుడు కోటా శ్రీనివాసరావు ఇంట్లో మరో విషాదం

**హైదరాబాద్, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 18:** దివంగత నటుడు కోట శ్రీనివాసరావు సతీమణి కోట రుక్మిణి హఠాన్మరణం చెందారు. అనారోగ్య కారణాలతో ఆమె మృతి చెందినట్టు సమాచారం. ఇటీవలే కోట శ్రీనివాసరావు చనిపోవడంతో అప్పటి నుంచి ఆమె ఆరోగ్యం మరింతగా క్షీణించినట్టు తెలుస్తోంది. రుక్మిణి వయస్సు 75 సంవత్సరాలు. ఈ(సోమవారం) మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో రుక్మిణి కన్నుమూశారు. ఈ మేరకు కుటుంబసభ్యులు అధికారికంగా ప్రకటించారు. ఇలా ఉండగా దివంగత నటుడు కోట శ్రీనివాసరావు(83) జులై 13 ఆదివారం ఉదయం కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆయన తుదిశ్వాస విడిచారు. జూబ్లీహిల్స్ మహాప్రస్థానం స్మశానవాటికలో కోట అంత్యక్రియలు జరిగాయి. 1942 జులై 10వ తేదీన కృష్ణా జిల్లా కంకిపాడులో కోట జన్మించారు. 1978లో 'ప్రాణం ఖరీదు' సినిమాతో ఆయన సినిమాల్లో అరంగేట్రం చేశారు. 750కి పైగా సినిమాల్లో కోట శ్రీనివాసరావు నటించారు. నాలుగు దశాబ్దాల సినీ ప్రయాణంలో ఎన్నో విలక్షణ పాత్రలు పోషించారు. తమిళం, హిందీ, కన్నడ, మలయాళంలోనూ నటించారు. ప్రతిఘటన సినిమాతో విలన్‌గా మంచి గుర్తింపు పొందారు. 2015లో కోట శ్రీనివాసరావు పద్మశ్రీ అవార్డు సైతం అందుకున్నారు. కోట 9 నంది అవార్డులు, సైమా అవార్డు అందుకున్నారు. కాగా, ఇప్పుడు కోట భార్య కూడా తనువు చాలించడంతో కుటుంబంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.



# లబ్ధిదారులకు లక్షా యాభైవేల రూపాయల సీఎంఆర్ఎఫ్

## చెక్కులు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్ - ఆగస్టు 18:(నవభూమి ప్రతినిధి):** నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన ఆసిం బేగం, నునవత్ శంకర్ , నునవత్ లక్ష్మణ్ నాయక్ గార్లు గతంలో మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిఎం సహాయనిధి కింద దరఖాస్తు చేసుకున్నారు. వారికి ఈరోజు తన నివాసం వద్ద లక్ష యాభైవేల రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు.అనంతరం అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేద ప్రజలు సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ గారు మాట్లాడుత సిఎంఆర్ఎఫ్ ఆర్థిక సహాయం పేదలకు కొండంత అండగా మారిందన్నారు.సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రజాపాలన ద్వారా బడుగు,బలహీన వర్గాలకు అండగా నిలుస్తుందని కొనియాడారు. ప్రజాపాలనలో పేద,మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి,ఆరోగ్యశాఖ మంత్రివర్యులు శ్రీ దామోదర్ రాజానర్సింహ గార్లు కార్పొరేట్ రంగంలో వైద్యం అందించడంతో పాటు వైద్యానికి అయినా ఖర్చులు సిఎంఆర్ఎఫ్ ద్వారా పేదలకు అందించడం



చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో లబ్దిదారులు, నియోజకవర్గం ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు

# జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలి: యుఎస్ఎఫ్ఐ

**కుత్బుల్లాపూర్ - ఆగస్టు 18:(నవభూమి ప్రతినిధి)** రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనేఅమలుచేయాలియూఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు ఎం.చంద్రకాంత్ఎన్నికల ముందు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలన్నారు.

వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలోగా జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని యుఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుడు ఎం చంద్రకాంత్ ప్రభుత్వాన్ని కోరారు. నిరుద్యోగులపై రాష్ట్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ షాపూర్ నగర్ లో జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని ప్లకార్డులతో రసన వ్యక్తం చేయడం జరిగింది.ఈ సందర్భంగా యుఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు ఎం చంద్రకాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 18 నెలలు గడుస్తున్న కూడా ఇంతవరకు జాబ్ క్యాలెండర్ విడుదల చేయకపోవడం సిగ్గుచేటు, అదేవిధంగా ఎన్నికలలో నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను మైమర్చి అసలు నిరుద్యోగులను పట్టించుకునే పాపాన పోలేదు ఈ రేవంత్ రెడ్డి సర్కార్, అధికారంలోకి వస్తే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు ఆ హామీల ఊసే ఎత్తడం లేదని ధ్వజమెత్తారు . ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చమని పోరాటాల చేస్తుంటే పోరాటాలు చేసే వారిని అణిచివేయడం సిగ్గుచేటని , ఇది రాష్ట్ర ప్రభుత్వానికి మంచి తీరు కాదని యావత్ విద్యార్థి లోకం తలుచుకుంటే నిలబెట్టిన ప్రభుత్వాన్ని కూడా దించేసే శక్తి విద్యార్థులకు ఉందని అన్నారు.రాష్ట్రంలో నడుస్తున్నది ప్రజా పాలన కాదని, పర్సంటేజీల పాలనా అని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తమ తీరును మార్చుకొని వెంటనే జాబ్ క్యాలెండర్ విడుదల చేసి నిరుద్యోగులకు హామీలను



వెంటనే నెరవేర్చాలని లేనిపక్షంలో రాబోయే సర్పంచ్ జెడ్పిటిసి , ఎంపీటీసీ ఎన్నికలలో విద్యార్థులు ప్రభుత్వానికి బుద్ధి చెప్తారని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా అన్నారు. యు ఎస్ ఎఫ్ ఐ యావత్ నిరుద్యోగుల పక్షాన అండగా నిలబడి రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచి మరి ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలు సాగిస్తామనిఅన్నారు.ఈకార్యక్రమంలో యు ఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా నాయకులు ఖుషి,సాయి, సంతు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# లైఫ్ లైన్ తులసి హాస్పిటల్ సౌజన్యంతో లైవ్ వర్క్ షాప్

## ■ ఈస్ట్ హైదరాబాద్ ఐఎంఏ ఆధ్వర్యంలో లైవ్ వర్క్ షాప్



**కాప్రా,ఆగస్టు18,(నవభూమి న్యూస్):** లైఫ్ లైన్ తులసి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ ఈసీఎల్ వారి ఆధ్వర్యంలో లైవ్ వర్క్ షాప్ ను ఏఎస్ రావు నగర్ పరిధిలో ఉన్న హోటల్ కినారా గ్రాండ్ లో ఘనంగా నిర్వహించారు. సోమవారం తెలంగాణ రాష్ట్రంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హైదరాబాద్ ఈస్ట్ సంయుక్తంగా లైవ్ వర్క్ షాప్ ను ప్రారంభించారు. ఈ వర్క్ షాప్ కు హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రాల నుండి 100 మందికి పైగా వైద్యులు అంతర్దృష్టి విద్యా చర్చలతో పాల్గొన్నారు. ఇందులోని లైవ్ డమాన్స్ట్రేషన్ స్టేషన్లో భాగంగా సంక్లిష్టమైన జీవక్రియల శస్త్ర చికిత్సల గురించి గ్యాస్ట్రిక్ బైపాస్ ల గురించి, లైవ్ డమాన్ స్టేషన్ తో బాటు ఆంటీ సీయోలిసిస్



హెర్నియా తదితర శస్త్ర గురించి సర్జికల్ టీము నిపుణులు తదితర డాక్టర్ల మాట్లాడారు. ఈ అకాడమిక్ సెషన్ లో సింగల్ పోర్ట్స్ సర్జరీ మెటబాలిక్ సర్జరీ ట్రాన్సరల్ థైరాయిడమిక్రి ఐవి న్యూట్రిషన్ యాంటీ ఏజింగ్ ట్రీట్మెంట్, హార్ట్ బార్ చికిత్స విధానాల గురించి క్లుప్తంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జె.ఎస్ రాజకుమార్, డాక్టర్ కెఆర్ రావు, డాక్టర్ కే ఎల్ ధర్మేంద్ర, డాక్టర్ వెంకటేష్, డాక్టర్ అనిరుద్ రాజకుమార్ ,డాక్టర్ శ్రేయ రాజ్ కుమార్,డాక్టర్ వాసుదేవరావు,డాక్టర్ రఘుపతి రెడ్డి, డాక్టర్ అశోక్, పాల్గొన్నారు. డాక్టర్ దుర్గాప్రసాద్ నేతృత్వంలోని ఐఎంఏ వైద్యుల బృందం పాల్గొన్నారు ఈ సంఘటన ప్రపంచ స్థాయికిత్స నైపుణ్యం చికిత్సలు తదితరాల గురించి అభ్యాసం శ్రేష్టతకు అంకిత భావానికి ప్రతిభిమిస్తుంది. ఈ వర్క్ షాప్ ప్రపంచ స్థాయి నైపుణ్యాలకు వేదికగా నిలిచిందనీ కొనియాడారు.

# కేజీబీవీ సిబ్బందితో వెట్టిచాకిరి చేయిస్తున్న ప్రభుత్వాలు

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 18 :** నిరుపేద, అనాధ, డ్రాప్ అవుట్, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ బాలికల విద్య కోసం, లింగ వివక్షతను రూపుమాపడానికి, బాలికా సాధికారతను సాధించడానికి 2004 జులైలో అప్పటి కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం కస్తూరిభా గాంధీ బాలిక విద్యాలయం (కేజీబీవీ) లను దేశవ్యాప్తంగా ప్రారంభించింది. 2007లో సమగ్ర శిక్షా అభియాన్ (ఎస్.ఎస్.ఏ) పథకంలో కేజీబీవీలను విలీనం చేసింది. ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులను వెచ్చించేలా రూపొందించారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 5646 కేజీబీవీలు ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రంలో 495 కేజీబీవీలు కొనసాగుతున్నాయి. ఇందులో 403 కేజీబీవీలు ఇంటర్ వరకు పొడిగించబడ్డాయి. ఈ విద్యా సంవత్సరం సుమారు మరో 50 వరకు పొడిగించే అవకాశం ఉంది. బాలికల ఉన్నత మాధ్యమిక విద్య కోసం ఏర్పాటు చేయబడ్డ కేజీబీవీల్లో స్పెషల్ ఆఫీసర్ (ప్రిన్సిపాల్) నుండి అటెండర్ వరకు సిబ్బంది మొత్తం మహిళలనే నియమించడం విశేషం. దేశవ్యాప్తంగా కేవలం మహిళలచే ఉత్తమ ఫలితాలతో విజయవంతంగా నడపబడుతున్నవి బహుశా కేజీబీవీలు మాత్రమే. అయితే గత 20 ఏళ్లుగా విజయవంతంగా నడపబడుతున్న కేజీబీవీల్లో, ఆ విజయానికి కారకులైన సిబ్బందికి మాత్రం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అడుగడుగునా అన్యాయం చేస్తున్నాయి.

**నినాదంగానే భేటీ బచావో - బేటి పడావో**

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం బాలికా సాధికారికత గురించి, బాలికల విద్య అనివార్యత గురించి విపరీత ప్రచారం చేస్తున్నది. కానీ ఆచరణలో మాత్రం ఆ లక్ష్యం కోసం ఏర్పడ్డ కేజీబీవీల పట్ల అత్యంత నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నది. దేశవ్యాప్తంగా కేజీబీవీల సంఖ్య పెరుగుతున్నది. ఇంటర్ వరకు పొడగింపు పెరుగుతున్నది. కానీ నిధులను మాత్రం ఆస్థాయిలో కేంద్ర ప్రభుత్వం పెంచడం లేదు. కేజీబీవీ సిబ్బందికి కనీస వేతనాలు అందించే విషయంలో గానీ, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్న సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయించే విషయంలో గానీ, మోడీ ప్రభుత్వం ఏమాత్రం శ్రద్ధ చూపడం లేదని ఆరోపణలు ఉన్నాయి. సరికదా కేజీబీవీల నిర్వహణ బాధ్యతల నుండి నెమ్మదిగా వైదొలగి, రాష్ట్రాలపై నెట్టివేసే ప్రయత్నాలు చేస్తున్నది. బాలికల విద్య పట్ల, మహిళా సాధికారత పట్ల మోడీ ప్రభుత్వం ఆశించిన స్థాయిలో శ్రద్ధ చూపలేదు. కొత్త పథకాలను రూపొందించలేదు. కొనసాగుతున్న పథకాలకు నిధులు పెంచలేదు. ప్రచారం, ప్రకటనలకు మాత్రమే మోడీ ప్రభుత్వం పరిమితమైంది. సహజంగానే మోడీ ప్రభుత్వం విద్యారంగం పట్ల అత్యంత నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తుంది. కార్మికవర్గం పట్ల మరింత మొండి వైఖరి అవలంబిస్తుంది. దేశవ్యాప్తంగా కొనసాగుతున్న కేజీబీవీల్లో పనిచేస్తున్న నాన్ టీచింగ్, వర్కర్ల పట్ల, వారి శ్రేయస్సు పట్ల మోడీ ప్రభుత్వం నుండి కనీస స్పందన లేదన్నది వాస్తవం.

**వెట్టిచాకిరి చేస్తున్న కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్లు: తెలంగాణ రాష్ట్రంలో**

రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని అన్ని శాఖల్లోకెల్లా అతి తక్కువ వేతనాలు పొందుతున్నది బహుశా కేవలం కేజీబీవీ ఉద్యోగులు మాత్రమే.

అందులో నాన్-టీచింగ్, వర్కర్ల పరిస్థితి అత్యంత దయనీయం.

వీటిల్లో పనిచేసే అకౌంటెంట్, ఏఎన్ఎం, కంప్యూటర్ ఆపరేటర్, ఒకేషనల్ ఇన్ స్ట్రక్టర్స్ వంటమనిషి, వారి సహాయకులు, స్వీపర్, అటెండరు, వాచ్ ఉమెన్స్, స్కావెంజర్లు అతి తక్కువ వేతనాలతో పని చేస్తున్నారు. వీరు ఉదయం 5 గంటల నుండి రాత్రి 7 గంటల వరకు నిర్విరామంగా పనిచేస్తున్నారు. ఇది వెట్టిచాకిరితో సమానమన్నది చేదునిజం.

10వ తరగతి వరకు ఉన్న ఒక్కో కేజీబీవీలో 200 నుండి 250 మంది వరకు విద్యార్థినులు ఉంటారు. వీరి భోజన వసతి, నిర్వహణ బాధ్యత కోసం నాన్ టీచింగ్ వర్కర్లు ఉంటారు. అందులో 1 అకౌంటెంట్, 1 ఏఎన్ఎం, 1 కంప్యూటర్ ఇన్స్ట్రక్టర్, 1 ఒకేషనల్ టీచర్, 1 వంటమనిషి, 3 సహాయకులు, 1 అటెండర్, 1 స్వీపర్, 1 నైట్ వాచ్ వుమెన్, 1 డే వాచ్ వుమెన్, 1 స్కావెంజర్ మొత్తం 13 మంది పనిచేస్తున్నారు. అయితే కొన్ని కేజీబీవీల్లో కేవలం 9, 10 మంది మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు.

కోవిడ్ అనంతరం కేజీబీవీల్లోనూ ఆంగ్ల మాధ్యమం ప్రవేశపెట్టడంతో విద్యార్థుల సంఖ్య భారీగా పెరిగింది. ఇక ఇంటర్ కాలేజీలుగా పొడగింపబడిన కేజీబీవీల్లో 360 నుండి 440 వరకు విద్యార్థినులు ఉంటున్నారు. అంటే 150 నుండి 200 వరకు విద్యార్థుల సంఖ్య పెరిగింది. కానీ ప్రభుత్వం అదనంగా కేవలం ఒక వంటమనిషి సహాయకురాలిని మాత్రమే కేటాయించింది. విద్యార్థినుల సంఖ్య పెరుగుతున్నా, పనిచేసే సిబ్బంది సంఖ్యను ఆ స్థాయిలో ప్రభుత్వం పెంచడం లేదు. 360 మంది విద్యార్థులకు కేవలం ఒక వంట మనిషి, ముగ్గురు సహాయకులతో ప్రతిరోజు ఉదయం టిఫిన్, చట్నీ లేదా సాంబార్ మధ్యాహ్నం, రాత్రికి (రెండుసార్లు) అన్నం, పప్పు, కూర, రసం, మజ్జిగ సాయంత్రం స్నాక్స్ చేయాల్సి ఉంటుంది. నెలలో 4/5 సార్లు చికెన్, 4 సార్లు మటన్ వండాల్సి ఉంటుంది. టిఫిన్ విషయంలో పూరీ గాని, చపాతీ గాని ఉన్న రోజుల్లో సిబ్బంది తెల్లవారుజామున 3 నుండి ఉదయం 7 వరకు నిర్విరామంగా పనిచేస్తూనే ఉండాల్సి ఉంటుంది. గంటల తరబడి పొయ్యి దగ్గర నిలబడి పనిచేస్తూ ఉండాల్సి రావడం, నిరంతరం పొగ పీల్చడంతో వంట సిబ్బంది తీవ్ర అనారోగ్యాల పాలవుతున్నారు.

ప్రతిరోజు 5 నుండి 9 క్లాస్ రూంలు, హాస్టల్ రూంలు, డైనింగ్ హాలు శుభ్రం చేయడానికి ఒకే స్వీపర్ ఉండడంతో తీవ్రంగా అలసిపోతున్నారు. నడుము నొప్పులు, కీళ్లనొప్పులు వస్తున్నాయి.

ఇంతమంది విద్యార్థినులు ఉపయోగించే సుమారు 20 వరకున్న మల, మూత్రశాలలను శుభ్రపరచడానికి కేవలం ఒక స్కావెంజరును నియమించారు. వీరి బాధ వర్ణనాతీతం. రోజంతా మల,మూత్రశాలను శుభ్రం చేస్తూ గడపడంతో వీరు తరచుగా తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారు.

కొన్నిచోట్ల ఆ ఒక్క స్కావెంజర్ కూడా ఉండడం లేదు. ఆ పనిని మిగతా సిబ్బంది వంతులు వారిగా చేయాల్సి రావడం మరింత బాధాకరం.

ఒక్కో కేజీబీవీకి ఒకే అటెండర్ ఉండడంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు చెప్పులరిగేలా స్కూలంతా తిరగాల్సి వస్తుంది.

వీరెవరికి క్రమమైన డ్యూటీ చార్ట్ లేదు. కొన్ని కేజీబీవీల్లో ఎస్.ఓ నుండి పీజీసీఆర్టీలు, సీఆర్టీ ల (టీచర్లు) వరకు వర్కర్లతో వ్యక్తిగత పనులు చేయిస్తున్నారు. వాళ్లు తిన్న ప్లేట్లను, టీ గ్లాసులను కడిగిస్తున్నారు. మాట వినని వారిపై బెదిరింపులకు పాల్పడుతున్నారు.

స్కూల్ కోసం వచ్చిన కూరగాయలు గాని, ఇతర సరుకులు గాని వర్కర్లే లోడింగ్ చేసుకోవాలి. బరువైన వస్తువులు మోసేటప్పుడు, అర్ధరాత్రి తెల్లవారుజాముల్లో విధులకు వచ్చే క్రమంలో ప్రమాదాలకు గురవుతున్నారు. కొందరు అనారోగ్యాల బారిన పడి మరణించిన ఘటనలు ఉన్నాయి. అయినప్పటికీ ప్రభుత్వం నుండి వీరికి చికిత్స ఖర్చులకోసం గాని, ఎక్స్గ్రేషియా గాని, ఇన్సూరెన్స్ లాంటి ఆర్థిక సహాయం గాని లేకపోవడం అత్యంత బాధాకరం.

కేజీబీవీల నిర్వహణలో అకౌంటెంట్ల పాత్ర అతి ముఖ్యమైనది. ప్రభుత్వం అందిస్తున్న తక్కువ నిధులతోనే విద్యార్థులకు ఉన్నంతలో నాణ్యమైన భోజనం ఏర్పాటు చేయడానికి సరుకులు కేటాయించడంలో వీరు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు. గౌరవప్రదమైన వేతనం ఇవ్వాల్సిన అకౌంటెంట్లకు అతి తక్కువ వేతనాలు ఇస్తున్నారు.

ఏ.ఎన్.ఎంలకు వారంలో 03 రోజులు నైట్ డ్యూటీలు వేస్తున్నారు.

కాలేజీ విద్యార్థినులు నెలవారీ సమస్యలతో తరచూ అనారోగ్యాలకు గురవుతుంటారు. వీరిని ఆసుపత్రులకు ఏఎన్ఎమ్మే తీసుకెళ్లాల్సి ఉంటుంది. స్కూలుకు, కాలేజీకి ఒక్కరే ఏ.ఎన్.ఎం ఉండడంతో పనిభారం పెరిగి, ఒత్తిడికి గురవుతున్నారు. విద్యార్థుల ఆరోగ్యం కోసం ఆరాటపడి, వీరు అనారోగ్యాల పాలవుతున్నారు.

కంప్యూటర్, ఒకేషనల్ ట్రైనర్స్ ను పార్ట్ టైం పేరుతో విధుల్లోకి తీసుకుని, వారితో పూర్తి కాలం (ఫుల్ టైమ్) పనిచేయించుకుంటున్నారు. కానీ పార్ట్ టైం వేతనాలిస్తున్నారు. సెలవు రోజు, అర్ధరాత్రి అని చూడకుండా ఎమర్జెన్సీ పని పేరుతో పై అధికారుల అసంబద్ధ ఆదేశాలతో ఎస్.ఓ లు వీరితో పని చేయిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో జిల్లా విద్యాధికారులు వీరికి సంబంధంలేని పనులు బలవంతంగా కేటాయిస్తున్నారు.

ఈ పరిణామాలతో కేజీబీవి నాన్ టీచింగ్ సిబ్బంది, వర్కర్లు తరచూ అనారోగ్యాల పాలవుతున్నారు. శారీరక, మానసిక ఒత్తిడి భరించలేక కొద్దిమంది విధులకు రాజీనామా చేశారు. వారి స్థానంలో కొత్త వాళ్ళని ఇంకా భర్తీ చేయలేదు. ఇదే పరిస్థితి కొనసాగితే రానున్న రోజుల్లో మరింత మంది సిబ్బంది విధులకు దూరమయ్యే పరిస్థితి ఉన్నది. పెరిగిన విద్యార్థినుల సంఖ్యకు అనుగుణంగా వెంటనే ఖాళీలను భర్తీ చేయాల్సిన అత్యవసర పరిస్థితి ఉన్నది.

ఇక వేతనాల విషయానికి వస్తే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కేజీబీవీ అకౌంటెంట్, ఏఎన్ఎం లకు నెలకి ?17755 మిగతా సిబ్బందికి ?14203 ఇస్తున్నది.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వీరందరికీ నెలకి రూ.7800/- ల నుండి రూ.14300/- ల వరకు మాత్రమే వేతనాలు ఇస్తున్నది.

ఇదేపని చేస్తున్న తెలంగాణ గురుకుల అవుట్ సోర్సింగ్ సిబ్బందికి రూ.15600/-ల నుండి రూ. 24000/- ల వరకు వేతనాలు వస్తున్నాయి. ఇది కేజీబీవీల పట్ల ప్రభుత్వ వివక్షను తెలియజేస్తున్నది.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2006లో వచ్చిన జీవో నెంబర్ 14ను, ప్రస్తుతం జీవో నెం.60ని అమలు చేయకపోవడంవల్ల కేజీబీవీ నాన్ టీచింగ్ సిబ్బంది సుదీర్ఘకాలంగా నష్టపోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వ పీఆర్సీ ఇచ్చిన నివేదిక ప్రకారమైనా కనీస వేతనాలు అమలు కావడం లేదు.

ప్రతి ఉద్యోగికి సమానపనికి సమాన వేతనం ఇవ్వాలన్న సుప్రీంకోర్టు తీర్పు అమలు కావడం లేదు.

**హామీల అమలెప్పుడు:**

గత కేసీఆర్ ప్రభుత్వం కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేస్తామని ఉద్యమ సమయంలో, ఎన్నికల సమయంలో అసెంబ్లీ సాక్షిగా హామీ ఇచ్చారు. కానీ ఇచ్చిన హామీలను అమలు చేయలేదు.

ఈ నేపథ్యంలోనే కేజీబీవీల్లో పనిచేస్తున్న నాన్ టీచింగ్, వర్కర్లను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనాలు అమలు చేయాలని, తక్షణమే జీవో నెంబర్ 60 అమలు చేయాలని, కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేలా తగు చర్యలు తీసుకోవాలని, కార్మికులందరికీ కనీస వేతనాలు అమలయ్యేల ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరచాలని కోరుతూ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్లు ఉద్యమబాట పట్టారు. మంత్రులకు, ఎమ్మెల్యేలకు, జిల్లా కలెక్టర్లకు, విద్యాధికారులకు వినతి పత్రాలు ఇచ్చారు. సంబంధిత ప్రభుత్వ కార్యాలయాల ముందు, కేజీబీవీల ముందు నిరసన ప్రదర్శనలు చేశారు. ఎస్.పి.డి కార్యాలయాన్ని ముట్టడించారు.

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో నాటి ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ అధినేత, నేటి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరిస్తానని, వీలైనంత త్వరగా కనీస వేతనాలు అమలు చేస్తానని, రెగ్యులరైజేషన్ ప్రక్రియను పరిశీలిస్తానని హామీ ఇచ్చారు. తమ పార్టీ మేనిఫెస్టోలో చేర్చారు. కానీ 5 నెలలు కావస్తున్నా ఆ హామీ ఇప్పటికీ అమలు కాలేదు. తక్షణమే ఈ హామీని నెరవేర్చాల్సిన బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై ఉన్నది. అందుకు సంబంధించిన ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించాల్సి ఉన్నది. కేసీఆర్ ప్రభుత్వంలాగే హామీలు, ప్రకటనలతో కాలయాపన చేస్తే, రేవంత్ రెడ్డి సర్కారు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని గుర్తించాలి.

**కేజీబీవీ సిబ్బంది ప్రధాన డిమాండ్లు:**

1) కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న నాన్ టీచింగ్ సిబ్బంది వర్కర్లకు వెంటనే కనీస వేతనాలు అమలు చేయాలి.

2) గత, నేటి ప్రభుత్వాలు ఇచ్చిన హామీ మేరకు రెగ్యులరైజేషన్ ప్రక్రియను ప్రారంభించాలి.

3) కేజీబీవీల్లో చదువుతున్న విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా సిబ్బంది పోస్టులను పెంచి, యుద్ధ ప్రాతిపదికన భర్తీ చేయాలి.

4) జూనియర్ కాలేజీలుగా అప్ గ్రేడ్ అయిన కేజీబీవీల్లో అదనంగా సిబ్బందిని, వర్కర్లను వెంటనే నియమించాలి.

5) కేజీబీవీ ఉద్యోగులందరికీ పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలి.

6) అన్ని కేజీబీవీల్లో రెండో ఏ.ఎన్.ఎం ను నియమించాలి.

7) కంప్యూటర్, ఒకేషనల్ ఇన్ స్ట్రక్టర్ లకు ఫుల్ టైం వేతనం ఇవ్వాలి.

8) అకౌంటెంట్, ఏ.ఎన్.ఎంఇతర సిబ్బంది బదిలీలు చేపట్టాలి.

9) ప్రభుత్వ గుర్తింపు కార్డులు, ఆరోగ్య కార్డులు ఇవ్వాలి.

10) పదవీ విరమణ చేసిన వారికి మరణించిన వారికి గ్రాట్యుటీ చెల్లించాలి. వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇవ్వాలి.

11) అన్ని కేజీబీవీల్లో నాన్ టీచింగ్, వర్కర్లకు వీక్లీ ఆఫ్ అమలుచేయాలి. అమలు చేయని సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలి.

12) అన్ని కేజీబీవీలకు వంట పాత్రలు, గ్యాస్ సిలిండర్లు ఇతర పరికరాలు సరిపడా కొత్తవి సమకూర్చాలి.

13) నాన్ టీచింగ్, వర్కర్లపై పైఅధికారుల వేధింపులను నివారించాలి.

14) కేజీబీవీల నిర్వహణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి సంవత్సరం పెరిగిన ధరలకు అనుగుణంగా అవసరమైన బడ్జెట్టును కేటాయించి, ఖర్చు చేయాలి.

15) అన్ని కేజీబీవీలకు శాశ్వత భవనాలు, ప్రహరీ గోడల నిర్మాణం, ల్యాబ్, లైబ్రరీ, క్రీడా పరికరాలు, మౌలిక సౌకర్యాలు కల్పించాలి.

నిరుపేద బాలికలకు నాణ్యమైన విద్య అందించే, విద్యార్థుల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దే కేజీబీవీల నిర్వహణలో క్షేత్రస్థాయిలో తమ ఆరోగ్యాలను పణంగా పెట్టి, కీలకపాత్ర పోషిస్తున్న నాన్ టీచింగ్, వర్కర్ల సమస్యలు తీర్చి, డిమాండ్లు పరిష్కరించి, ఉపశమనం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం పైనే ఉంది. ప్రభుత్వం తన బాధ్యతను విస్మరిస్తే, తమ న్యాయమైన, ప్రజాస్వామ్యతమైన డిమాండ్ల సాధన కోసం, సమస్యల పరిష్కారం కోసం సంఘటితంగా ఉద్యమించాల్సిన అవసరం కేజీబీవీ నాన్ టీచింగ్, వర్కర్లపైనే ఉన్నది. పోరాడితే పోయేదేం లేదు బానిస సంకెళ్లు తప్ప అన్న నానుడిని మరోసారి నిజం చేయాల్సిన అవసరం ఉన్నది... ప్రభుత్వం కస్తూర్బా స్కూల్ సమస్యలను పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు

## మరికొన్ని గంటల్లో భారీ వర్షం.. తస్మాత్ జాగ్రత్త

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి ఆగస్టు 18 :** భాగ్యనగరంలో మరోసారి భారీ వర్షం కురవనుంది. వరుణుడు మరోసారి నగర వాసులపై తన ప్రతాపం చూపాడానికి సిద్ధమైనట్లు వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది రానున్న మరికొన్ని గంటల్లో నగరంలో భారీ వర్షాలు కురవనున్నట్లు తెలిపింది. మరో రెండు రోజులపాటు ఈ భారీ వర్షాలు కొనసాగుతాయని సూచించింది. జీహెచ్ఎంసీ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ మేరకునగర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. అయితే నిన్న కురిసిన కుండపోత వర్షానికి హైదరాబాద్ నగరంలోని లోతట్టు ప్రాంతాలు అన్ని చెరువులను తలపిస్తున్నాయి. రోడ్లన్ని జలమయం అయ్యాయి వాటర్ లాగిన్ పాయింట్స్‌లో వర్షపు నీరునిలిచి పోయింది. రోడ్లపై నిలిచిపోయిన వర్షపు నీరును జీహెచ్ఎంసీ సిబ్బంది క్లియర్ చేస్తున్నారు